జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 257 | హైదరాబాద్, జులై 07 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# ముగ్గురూ... ముగ్గురే..!

## తెలంగాణలో ఆసక్తకరంగా రాజకీయం







హైదరాబాద్, జులై 6, :చాలాకాలంగా అధికార టీఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెసును విమర్శించడం మానేసింది. బలహీనపడిన పార్టీతో తలపడుతుంటే తనకే అవమానంగా భావించింది. పైపెచ్చు మరోవైపు బీజేపీ విజృంభించడం మొదలు పెట్టింది. దీంతో ముఖాముఖి పోరు బీజేపీ, టీఆర్ఎస్ ల మధ్యనే అన్న రాజకీయ భావన వ్యాపించింది. ఇది కచ్చితంగా టీఆర్ఎస్ కు నష్టం చేకూర్చే అంశమే. మోడీ కరిష్మా, మత పరమైన అజెండా కలగలిసి సున్నితమైన సమయాల్లో తీవ్రమైన ప్రబావాన్ని చూపే అవకాశం ఉంటుంది. అది కమలం పార్టీకి పొలిటికల్ గెయిన్ గా మారుతుంది. కాంగ్రెసుతో అటువంటి పరిస్థితి తలెత్తదు. ఆ పార్టీ సెన్సిటివ్ అజెండాను తలపైకి ఎత్తుకోదు. అందువల్ల సులభంగానే తిప్పికొట్టవచ్చు. అందుకే కాంగ్రెసు పార్టీయే రాష్ట్రంలో తనకు ప్రదాన ప్రత్యర్థిగా ఉండాలని టీఆర్ఎస్ కోరుకుంటోంది. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ కొరత తీరుతున్నట్లే కనిపిస్తోంది.తిట్టడానికైనా, కొట్టడానికైనా సమ ఉజ్జీ ఉండాలంటారు. కాంగ్రెసు పార్టీని తిట్టడంలో తొలి నాళ్ల నాటి ఉత్సాహం టీఆర్ఎస్ లో లోపించింది. బీజేపీని తిడితే ఆ పార్టీ రోజురోజుకీ పెరిగిపోతుంది. ప్రధాన ప్రత్యర్థిగా ఆవిర్భవిస్తుంది. ఈ డైలమాలో అధికార పార్టీ చాలా కాలంగా తెలంగాణలో సందిగ్ధ పరిస్థితిని ఎదుర్కొంటోంది. దీనిని సాకుగా చేసుకుని కీలక నేతలు , ఎంపీలు బండి సంజయ్ , అరవింద్ వంటివారు రెచ్చగొడుతున్నారు. దారుణమైన పదజాలంతో ముఖ్యమంత్రినే లక్ష్యంగా చేసుకుంటూ విమర్శలు గుప్పిస్తూ వచ్చారు. ఆయా విమర్శలకు కేసీఆర్ స్పందించలేదు. కేటీఆర్, హరీశ్ వంటి వారే బదులిచ్చారు. ముఖ్యమంత్రి స్పందిస్తే బీజేపీకి అనవసర ప్రాధాన్యం ఇచ్చినట్లవుతుందనే ఉద్దేశంతోనే మౌనం వహించారు. రేవంత్ రాక తో కాక పెరిగింది. ఆయన కూడా ముఖ్యమంత్రినే టార్గెట్ చేస్తున్నారు. పీసీసీకి జోష్ వచ్చింది కాబట్టి కాంగ్రెసును తిట్టడానికి టీఆర్ఎస్ కు కూడా చాన్సు వచ్చింది. ఇప్పటికే పీసీసీ అధ్యక్షునిపై ఓటుకు నోటు కేసు వంటి ఆరోపణలున్నాయి. పైపెచ్చు చంద్రబాబుకు సన్నిహితుడనే విమర్శలు ఉన్నాయి. అందువల్ల ఆయన ఎంత పోరాటం చేసినా టీఆర్ఎస్ కు దీటుగా పార్టీని నిలబెట్లలేడనే ధీమా అధికార పార్టీలో కనిపిస్తోంది. కమలం పార్టీని కంట్రోల్ చేయడానికి పీసీసీ నేతపై బాణాలు ఎక్కుపెడితే సరిపోతుందని బావిస్తోంది. తద్వారా పోటీ కాంగ్రెసు, టీఆర్ఎస్ ల మధ్యే అన్న భావనను ఉద్ధృతం చేయవచ్చని భావిస్తున్నారు.ఏదేమైనా గడచిన కొన్ని రోజులుగా బీజేపీ జోరు తగ్గింది. ఇందుకు రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి హుజూరాబాద్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఈటల రాక వల్ల వచ్చిన అడ్వాంటేజ్ ను పటిష్ఠం చేసుకోవాలని కమల నాథులు భావిస్తున్నారు. తెలివిగా టీఆర్ఎస్ ను రెచ్చగొట్టకుండా తమ పని తాము చేసుకుపోవాలని వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. బండి సంజయ్ పాదయాత్రలో జిల్లాల వారీ అంశాల ద్వారా పకడ్బందీగా దాడి చేయాలనేది మరో ఆలోచన. అందుకే కొత్త పీసీసీ నేత నియామకం తర్వాత బీజేపీ దూకుడు తగ్గించింది. కేసీఆర్ ను వ్యక్తిగతంగా తీవ్రంగా దూషించే రేవంత్ కారణంగా పీసీసీ డ్యామేజ్ కావడం ఖాయమని కమలం పార్టీ అగ్రనాయకులు సైతం అంచనా వేస్తున్నారు. ఓటుకు నోటు కేసు విచారణ క్రమేపీ కీలక దశకు చేరుకుంటోంది. టీఆర్ఎస్ , కాంగ్రెసులను కలిసి కట్టుగా లక్ష్యం చేసుకోవాలనేది బీజేపీ యోచన. ఇద్దరు ప్రత్యర్థులతో పోరాడుతున్న భావనను ప్రజల్లోకి పంపాలనుకుంటున్నారు. ప్రస్తుతం హుజూరాబాద్ మూడు పార్టీలకు కీలకంగా మారింది. అక్కడ ఓటమి ఎదురైతే (మిగతా 2లో..)



## ఎంఎస్ఎంఈలకు బ్యాంకులు అండగా ఉండాలి:కేటీఆర్

హైదరాబాద్,జులై 06, ప్రజాపాలన ప్రతినిధి:పారిశ్రామిక రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు బ్యాంకులు అండగా నిలవాలని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కోరారు. ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధి కోసం ఇండియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రేరణ కార్యక్రమాన్ని మంత్రి కేటీఆర్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ఎంఎస్ఎంఈ రంగం కోసం ప్రత్యేకంగా ప్రేరణ కార్యక్రమాన్ని ఇండియన్ బ్యాంక్ ప్రారంభించడం స్వాగతించదగ్గ విషయమన్నారు. రుణాలు, ఫండింగ్ విషయంలోనూ పారిశ్రామిక రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న సూక్ష్మ, మధ్యతరహా పారిశ్రామిక వేత్తలకు బ్యాంకులు అండగా ఉండాలని సూచించారు. ఈ దిశగా ఎంఎస్ఎంఈ రంగం కోసం ప్రేరణ కార్యక్రమాన్ని తీసుకువచ్చిన ఇండియన్ బ్యాంక్‌కి కేటీఆర్ అభినందనలు తెలిపారు.తెలుగు రాష్ట్రాల్లో ఉన్న స్వయం సహాయక సంఘాలు గత రెండు దశాబ్దాలుగా తీసుకున్న రుణాలకు అద్భుతమైన రీపేమెంట్ శాతాన్ని కలిగి ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. ఇండియన్ బ్యాంకుతో ఇప్పటికే కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం ఉందని తెలిపారు. అద్భుతంగా అభివృద్ధి చెందుతున్న అర్బన్ డెవలప్‌మెంట్ రంగంలో ఉన్న అవకాశాలను పరిశీలించాలని కేటిఆర్.. బ్యాంక్ సీఈఓ అండ్ ఎండీ పద్మజా చుండురిని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టీ-హబ్ మరియు వి-హబ్ లో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ బ్యాంక్ మరింతగా విస్తరించి అద్భుతమైన ప్రగతి సాధిస్తుందన్న ఆకాంక్షను మంత్రి కేటీఆర్ వ్యక్తం చేశారు.

# నేడే కేబినేట్ విస్తరణ..



న్యూఢిల్లీ : కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ముహూర్తం ఖరారైంది. బుధవారం సాయంత్రం 6 గంటలకు కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. అయితే, మంత్రివర్గంలో మార్పులు, చేర్పుల గురించి ఉత్కంఠ కొనసాగుతోంది. యువత, మహిళలు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులు, అగ్ర వర్ణాలు ఇలా... ఎవరికి ఎన్ని పదవులు లభిస్తాయోనే విషయంపై రకరకాల ఊహాగానాలు వస్తున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వంలోని అత్యున్నత వర్గాలు జాతీయ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం, నూతన మంత్రివర్గంలో బడుగు, బలహీన, తాడిత, పీడిత, వంచిత, ఆదివాసీ, అణగారిన వర్గాలకు పెద్ద పీట వేయబోతున్నట్లు తెలుస్తోంది. మరీ ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యం లభించబోతోందని తెలుస్తోంది. రాష్ట్రాలవారీగా తక్కువ జనాభాగల సామాజిక వర్గాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇతర వెనుకబడిన వర్గాలు (ఓబీసీ)లకు చెందిన 20 మందికి పైగా కొత్త మంత్రివర్గంలో కనిపించే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. అదేవిధంగా ఎస్సీలు, గిరిజనులు కూడా చెప్పుకోదగ్గ వాటాను పొందుతారని సమాచారం. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, కొత్త మంత్రుల వయసు చాలా తక్కువ ఉండబోతోందని తెలుస్తోంది. యువ నేతలకు మంచి అవకాశం దొరకబోతోందని చెప్తున్నారు. (మిగతా 7లో..)



## 28 మందితో వెళ్తున్న విమానం మిస్సింగ్..

మాస్కో,జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు రష్యాలో 28 మందితో ప్రయాణిస్తున్న ఓ విమానం అదృశ్యమైంది. పెట్రోపవల్స్క్-కామ్‌చెట్‌స్కీకి నుంచి పలానాకు వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఏఎన్-26 విమానం ల్యాండింగ్ సమయంలో .. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో సంబంధాలు తెగిపోయాయి. విమానంలో 22 మంది ప్రయాణికులు, 6 మంది సిబ్బంది ఉన్నారు. విమానం రేడార్ల నుంచి అదృశ్యమైనట్లు అధికారులు గుర్తించారు.



## 8 రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం..

### దత్తన్న బదిలీ

న్యూఢిల్లీ,జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో 8 రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం గవర్నర్లను నియమించింది. ఈ ఎనిమిది మందిలో నలుగురు కొత్త వారు కాగా, మిగిలిన నలుగురు బదిలీ అయ్యారు. గవర్నర్ బండారు దత్తాత్రేయకు స్థాన చలనం కలుగగా, ఏపీ బీజేపీ నేత కంభంపాటి హరిబాబును గవర్నర్ పదవి వరించింది.హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా కొనసాగుతున్న బండారు దత్తాత్రేయను హర్యానాకు బదిలీ అయ్యారు. మిజోరం గవర్నర్‌గా (మిగతా 2లో..)



# 27వ డివిజన్లో సిసి రోడ్ నిర్మాణ పనులు



బాలాపూర్, జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: అంచెలంచెలుగా అభివృద్ధి పనులు పూర్తవుతాయని కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో మీర్ పేట్ నగర పాలక సంస్థ లోని 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో పోచమ్మ అమ్మవారు టెంపుల్ వద్ద సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం నాడు శంకుస్థాపన కార్యక్రమానికి కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు తో కలిసి ముఖ్యఅతిథిగా మీర్ పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ..... కార్పొరేషన్ ను అభివృద్ధి చేయడంలో ఏప్పుడు ముందుంటామని ప్రతి డివిజన్లో అంచెలంచెలుగా పనులు పూర్తవుతాయని హామీ ఇచ్చారు. స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ..... పట్టణ ప్రగతి భాగంగా హరితహారం కార్యక్రమం గానీ, ప్రజలకు కాలనీ వాసులకు ఏ సమస్యకైనా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మనస్ఫూర్తిగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు భీమ్ రాజ్. టిఆర్ఎస్ నాయకులు దీప్ లాల చౌహాన్, మాజీ సర్పంచ్ పాండు గౌడ్, సాయి రెడ్డి. గోపాల్, శివకుమార్. బండి నాగేష్, నరసింహారెడ్డి, కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి ముస్లిం పుర యంగ్ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక



మెట్ పల్లి, జూలై 06 (ప్రజాపాలన ప్రతినిధి) : మెట్ పల్లి పట్టణంలోని ముస్లిం పుర యంగ్ యూత్(ఎంపీవైవై) నూతన కార్యవర్గాన్ని మంగళవారం ముస్లిం పుర పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారు. యూత్ నూతన అధ్యక్షుడిగా షేక్ సమీర్, ఉపాధ్యక్షులుగా ముజ్జు ముదాసీర్, ముజమిల్, సెక్రటరీగా అజహర్, జాయింట్ సెక్రటరీగా మహ్మద్ రజిలు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల పలువురు మత పెద్దలు యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పుర యూత్ సభ్యులు, పెద్దలు షేక్ సదక్, మహ్మద్ జహీర్ మోల్ సాబ్, సాజిద్ బేగ్, ఇలియాస్ మోల్ సాబ్, అజహర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాతో కుటుంబానికి ఆధారం..

**– కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



మెట్ పల్లి, జూలై 06(ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు బీమా పథకం ద్వారా రైతు కుటుంబాలకు సరైన ఆధారం లభిస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆరపేటకు చెందిన పుడుకారం జీవన్ రెడ్డి అను రైతు ఇటీవల మృతిచెందగా రైతు బీమా పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5 లక్షల విలువ గల చెక్కును సదరు రైతు కుటుంబానికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతు బీమా పథకం రైతు కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. వాటిని రైతుల స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కోఆప్షన్ సభ్యుడు పన్నాల మాధవ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్గం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇల్లు ఒక హరిత వనం గా మారాలి:చైర్పర్సన్ భోగ శ్రావణి



జగిత్యాల, జులై 06 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణంలో ప్రతి ఇల్లు ఒక హరిత వనం గా మారాలని బాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి అన్నారు. మంగళవారం పట్టణ ప్రగతి కార్యక్రమంలోభాగంగా పట్టణంలో 07, 18, 25, 30, 32, 33, వార్డు లో పూల మొక్కలను, పండ్ల మొక్కలను ఇంటింటికి పంపిణిచేసినారు. అలాగె గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిరుపయోగంగా ఉన్న ప్రాథమిక పాఠశాలను దీనిపై చైర్పర్సన్ ప్రత్యేక దృష్టి ఉంచి అంగన్వాడీ కేంద్రానికి, విద్యార్థులకు రాత్రి బడి , నిరక్షరాసులకు చదువుకునేందుకు ఉపయోగపడే విధంగా స్థానిక కలెక్టర్ రవి తో మాట్లాడి ఉన్నత విద్యను విద్యార్థులకు అందించే విధంగా కృశిచేస్తనన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మారుతీ ప్రసాద్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు వల్లేపు రేణుక మొగిలి, బండారి రజిని నరేందర్, కోరే గంగమల్లు, చుక్క నవీన్, అరుముల్ల నర్సమ్మ, కల్లపెల్లి దుర్గయ్య, డి.ఈ లచ్చిరెడ్డి, ఎ.ఈ ఆయుబ్ ఖాన్, శరణతేజ, హరితాహారం ఇంచార్జి విద్యాసాగర్ రావ్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, అశోక్, కౌన్సిలర్లు, నాయకులూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పట్టణ ప్రగతి కార్యక్రమం

బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన: కాలనీవాసులతోనే ఆ డివిజన్ అభివృద్ధికి మార్గదర్శకులు అవుతారని కార్పొరేషన్ మేయర్ అన్నారు. బడంగ్పేట్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్ కార్పొరేటర్ లిక్కి మమతా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి, హరితహార ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై, కాలనీ వాసులతో కలిసి, స్థానిక కార్పొరేటర్ తో పాటు మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....అనంతరం పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా కాలనీల అధ్యక్షుల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి డివిజన్లలో అభివృద్ధి చెందాలంటే కాలనీ వాసులు అందరూ సహకరించాలని, మార్గదర్శకులుగా ముందుకు వెళ్ళినప్పుడు ఆ డివిజన్ డెవలప్మెంట్ పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, శానిటేషన్ సిబ్బంది, నగర దీపికలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలి:గుమ్ముల శ్రీనివాస్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై06, ప్రజాపాలన : పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలి బీసీ జాగృతి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తా లో తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల19వ తేదీన ప్రారంభం కాబోయే పార్లమెంటు సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో గత నలభై సంవత్సరాలుగా చట్టసభల్లో రిజర్వేషన్లు కావాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ జనాభాలో తొమ్మిది శాతం, రాష్ట్ర జనాభాలో మూడు శాతం ఉన్న అగ్రకులాలు దేశాన్ని, రాష్ట్రాలను డెబ్భై నాలుగు సంవత్సరాలుగా పరిపాలిస్తున్నారని అన్నారు. దేశ జనాభాలో 60 శాతం, రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలు అనిచివేతకు గురవుతున్నారని అన్నారు. ఈ దేశ ప్రజాస్వామ్యం ఇదేనా సమ సమాజ నిర్మాణం ఇదేనా అని అన్నారు. పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 రాజకీయ పార్టీలలో ముప్పై రెండు పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఉన్నప్పటికీ బిల్లు పెట్టకపోవడం అంటే ఇది ముమ్మాటికీ బీసీలను రాజకీయ వివక్షకు గురి చేయడం అవుతుందన్నారు. ఇప్పటికైనా పార్లమెంట్లో బీసి రిజర్వేషన్ బిల్లు పెట్టి బీసీ చిరకాల ఆకాంక్షను బీసీల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ జిల్లా నాయకులు రమేష్ సదానందం కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతిలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్రెడ్డి



మేడిపల్లి, జూలై6 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ డివిజన్లోని పద్మావతి కాలనీలో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టిన స్థానిక కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్రెడ్డి కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యలను రజితపరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలానీవాసులు తెచ్చారు. కలుషిత నీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. మరో కొత్త పైపు లైన్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా కాలనీలో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి మొక్కలను నాటారు. కాలనీలవాసులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ చందాన,ఏఈ వసంత, జలమండలి అధికారి సత్యనారాయణ, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,కృష్ణ, సముద్రాల నవీన్ ,అది లక్ష్మి ,భాస్కర్ రెడ్డి ,నర్సింహా రెడ్డి ,బూచి రెడ్డి ,అభిషేక్ రెడ్డి ,బిక్షపతి ,వేణుగోపాల్ రెడ్డి ,బోరంపేట్ జయకృష్ణ ,సుంకు శేఖర్ రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి గౌరిగా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు:మంచిర్యాల ఏ సి పి అఖిల్ మహాజన్



జన్నారం, జూలై06, ప్రజాపాలన :పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల ఏ సి పి అఖిల్ మహాజన్ హెచ్చరించారు. మండలం లోని ఇంధనపెల్లి గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను మంగళవారం ఏసిపి సందర్శించారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ వస్తున్న తరుణంలో పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు , అటవీ శాఖ అధికారులకు , పశువు వైద్యాధికారి కి తగు సూచనలు చేశారు , పశువులను వేరే ప్రాంతాలకు తీసుకెళ్తున్న వారి యొక్క సంబంధిత ధ్రువపత్రాలను అధికారుల నుండి తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు , ఎవరైనా అక్రమ రవాణా చేస్తే వారి పేర్లను పోలీసులకు తెలియజేయాలని కోరారు. వేరే వ్యక్తులు ఎవరైనా రోడ్డుపైన ఆపి చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు , ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట్ సీఐ నారాయణ నాయక్ , జన్నారం ఎస్ఐ మధుసూదన్రావు , ఎఫ్ ఆర్ వో అవినాష్ అవినాష్ రాథోడ్ , వైద్యాధికారి కస్తూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## డివిజన్లోని సమస్యల పరిష్కారానికి కృషి: గుర్రాల వెంకటేష్ యాదవ్



మేడిపల్లి, జూలై6 (ప్రజాపాలన ప్రతినిధి) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్ తెలిపారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా గుర్రాల వెంకటేష్ యాదవ్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ వాసులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి డివిజన్లోని కాలనీలలో బస్తీ బాట కార్యక్రమాన్ని చేపట్టినారు. ఈ సందర్భంగా విద్యుత్, డ్రైనేజ్ పనులను పరిశీలించిన అనంతరం కాలనీ వాసులతో సమస్యలపై చర్చించారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 121 వ జయంతి వేడుకలు



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన న్యూస్:సమైక్య భారతదేశ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ని కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మా తెలిపారు. మీర్ పేట్ నగరపాలక సంస్థ లోని ఆర్ ఎన్ రెడ్డి నగర్ లో భాజపా కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మా ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 121వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ అమరవీరుని జయంతి సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను సాధించాలని ప్రతి హిందుత్వానికి పిలుపునిచ్చారు. సమైక్య సమగ్రత భారతదేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాజపా కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మమతా ప్రవీణ్, సీనియర్ లీడర్ యాదగిరి, ఘాల ప్రభాకర్, నాగరాజు, బిక్షపతి చారి, కరుణానిధి, కంటెస్టెంట్ కార్పొరేటర్ తిరుపతి రెడ్డి, కాలని వైస్ ప్రెసిడెంట్ స్వామి కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మురళి, చారి, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురూ... ముగ్గురే..!

(మొదటి పేజీ తరువాయి)

టీఆర్ఎస్ కు సవాల్ విసరడమనేది బీజేపీకి సాధ్యం కాదు. బలమైన అభ్యర్థి ఉండి కూడా గెయిన్ చేయలేకపోతే పార్టీపై తెలంగాణ వ్యాప్తంగా ప్రజల్లో విశ్వాసం సడలిపోతుంది. 2019 ఎన్నికలలో గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ లాభపడింది. దానిని కాపాడుకోవడానికి కొత్త ప్రణాళికలు అమలు చేయాల్సిన అవసరం కనిపిస్తోంది. 2018లో కాంగ్రెసు, టీడీపీ పొత్తు రాష్ట్రంలో వికటించింది. నిజానికి అప్పట్నుంచే నైతికంగా తెలంగాణలో కాంగ్రెసు పతనం ప్రారంభమైందని చెప్పాలి. కార్యకర్తల్లోనూ, ,ద్వితీయ శ్రేణి నాయకత్వంలోనూ కాంగ్రెసు ఇక అధికారంలోకి రాదనే అపనమ్మకం ఏర్పడిపోయింది. సైకిల్ తో పొత్తు వద్దని అనేకమంది మొరపెట్టుకున్నా అధిష్ఠానం లెక్క చేయలేదు. గతంలో తెలంగాణలో టీడీపీకి గట్టి ఓటు బ్యాంకు ఉండేది. అది చెల్లాచెదురైపోయింది. టీఆర్ఎస్ బాగా లాభపడింది. బీజేపీ కూడా కొంత వరకూ గుంజుకుంది. కాంగ్రెసుకు రేవంత్; సీతక్క వంటి వారు మినహా పెద్దగా క్యాడర్ వచ్చి పడినది లేదు. కానీ టీడీపీ కార్యకర్తల్లో ఇంకా రేవంత్ పట్ల సానుకూలత ఉంది. హుజూరాబాద్ లో మంచి ఫలితం సాధించాలనేది పీసీసీ నేత తక్షణ లక్ష్యం. మాజీ టీడీపీ నాయకుడు పెద్ది రెడ్డి వంటివారు బీజేపీ పట్ల విసుగుతో కాంగ్రెసుకు సహకరించవచ్చని అంచనా వేస్తున్నారు. గతంలో కాంగ్రెసు, టీడీపీ పొత్తు రివర్స్ అయినప్పటికీ ఇప్పుడు లాభించే సూచనలున్నాయని రాజకీయ పరిశీలకులు బావిస్తున్నారు. కానీ బహిరంగంగా చెట్టపట్టాలు వేసుకునే సాహసం చేయకపోవచ్చు. ఏం జరిగినా తనకు అనుకూలంగా మలచుకోగల నేర్పు కేసీఆర్ కు ఉంది. జోరు మీదున్న బీజేపీ 'బండి'కి రేవంత్ ను అడ్డు గోడగా పెట్టి తాను అనుకున్నది సాధించే అవకాశం చిక్కింది. టీఆర్ఎస్ కు పీసీసీ అధ్యక్షుడి రూపంలో ప్రియమైన శత్రువు లభించాడు.

## 8 రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం..

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్న పీఎస్ శ్రీధరన్ పిళ్లై గోవా గవర్నర్గా, హర్యానా గవర్నర్గా కొనసాగుతున్న సత్యదేవ్ నారాయణ్ త్రిపుర గవర్నర్గా, త్రిపుర గవర్నర్గా కొనసాగుతున్న రమేశ్ బైస్ జార?ండ్ గవర్నర్గా నియామకం అయ్యారు.

**కొత్త గవర్నర్లు**

మిజోరం గవర్నర్ –కంభంపాటి హరిబాబు
మధ్యప్రదేశ్ గవర్నర్ – మంగూభాయ్ ఛగన్భాయ్ పటేల్
హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ – రాజేంద్ర విశ్వనాథ్
కర్ణాటక గవర్నర్ – థావర్ చంద్ గెహ్లాట్

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



మేడిపల్లి, జులై6 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ కొత్త శ్రీవిద్య చక్రపాణి గౌడ్ తెలిపారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ శ్రీవిద్య చక్రపాణి గౌడ్ డివిజన్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్త చెదారంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం ఇంటింటా మొక్కలను పంపిణీ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జి.జగదీశ్వర్ రెడ్డి ,సంతోష్ రెడ్డి ,సిరుముళ్ల శ్రీనివాస్, ఇల్లూరి శ్రీనివాస్ గుప్త ,మెడిశెట్టి వెంకట్ గుప్త,గోవిందరాజులు, సత్తయ్య,మరియు మహిళలు ధర్మవతి,జమున రెడ్డి,లావణ్య పాల్గొన్నారు.

## అమ్ముడు పోయిన ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చెయ్యాలి

– కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబొద్దిన్



మెటి పల్లి, జూలై 06 (ప్రజాపాలన ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ చెమటను ధార పోసి గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ బి ఫాం తో గెలిచి అమ్ముడు పోయిన ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేసి మీ చిత్త శుద్ధి ఎంటో నిరూపించుకోవాలని మెట్ పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అమ్ముడు పోయిన ఎమ్మెల్యే లపై అనర్హత వేటు వెయ్యనప్పుడు ఈ అనర్హత చట్టాలు ఎందుకు అని ప్రశ్నించారు. మీరు అమ్ముడు పోయింది కాక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి లకు పదవి ఇస్తే ఓటు కు నోటు అని కారు కూతలు కుస్తారా అని అన్నారు. మీకు అన్నం పెట్టిన కాంగ్రెస్ పార్టీ నీ నిసిగ్గుగా విమర్శలు చేస్తారా తప్పుడు కూతలు కుసే టి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే లు మీ పద్దతి మార్చుకోండని అన్నారు. పార్టీలు ఫిరాయించిన వారు పదవులకు రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో పాల్గొనాలని అన్నారు. ఈ సమావేశంలో అమ్మ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అందే మారుతి బాపూజీ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, యూత్ నాయకులు కోటగిరి చైతన్య పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు - కొప్పుల, ఎర్రబెల్లి



జగిత్యాల, జులై 06 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లాలో మంగళవారం రోజున కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో ఎంపీజిఎస్వై పథకం ద్వారా కట్లకుంట మాదాపూర్ రోడ్డు మరియు చిన్న మెట్పల్లి బ్రిడ్జికి శంకుస్థాపన మరియు సంగెం గ్రామంలో రైతు వేదిక 33/11కేవీ సబ్ స్టేషన్ ను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ప్రారంభించారు. వారి వెంట జిల్లా అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో రాష్ట్ర మంత్రి పర్యటన



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 6,ప్రజాపాలన:జిల్లాలో ఈ నెల 7, బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు పర్యటించనున్నట్లు మంత్రి పి.ఎస్. సి హెచ్.సత్యనారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గం?ల వరకు కిష్టంపేట గ్రామంలో ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ తో కలిసి ప్రతి కార్యక్రమంలో పాల్గొంటారు. 9.30 గం॥లకు అక్కడి నుండి బయలుదేరి జోడువాగుల గ్రామానికి చేరుకొని 10 గం?లకు అర్బన్ ఫారెస్ట్ ప్రాంతంలో హరితహారం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. 11 గం?లకు జోడుగువాగుల గ్రామం నుండి బయలుదేరి 12 గం?లకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావుతో కలిసి లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో పల్లెప్రగతి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

### మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లతో పలు అంశాలపై సమీక్ష సమావేశం



మధిర, జులై 06, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీస్థానిక మధిర మార్కెట్ కార్యాలయంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న పత్తి మిర్చి వంటల ఏర్పాట్లపై ముందస్తు ప్రణాళికగా డైరెక్టర్ తో చర్చించడం జరిగింది మరియు మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్నటువంటి 5 చెక్ పోస్టులులైన ఎర్రుపాలెం బోనకల్లు రాజుపాలెం ఆత్మకూరు మధిర లోకల్ చెక్ పోస్ట్ లు ద్వారా వచ్చే ఆదాయం గురించి మార్కెట్ కమిటీ బడ్జెట్ గురించి బోర్డు మెంబర్స్ తో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మరియు మార్కెట్ కమిటీ కార్యదర్శి చౌదరెడ్డి బి లక్ష్మణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఈ నెల 12న చలో కలెక్టరేట్



జన్నారం జూలై 06, ప్రజా పాలన ప్రతినిధి :ఈనెల 12న చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టినట్లు కళాకారుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ ఆర్ బోస్ తెలిపారు మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కళాకారుల ఆటపాటలతో గద్దెనెక్కిన టిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు, తెలంగాణ ఏర్పడి ఏడు సంవత్సరాలు గడుస్తున్న కానీ కళా కారణం మాత్రం ఏనాడు పట్టించుకోవడం లేదన్నారు, ఎలాంటి షూరిటీ లేకుండా రూపాయలు 10 లక్షలు ఒక్కొక్క కళాకారుడి ఇవ్వాలని, కళాకారులకు ఉద్యోగం కల్పించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని 45 సంవత్సరాలు నిండిన కళాకారుడికి రూపాయలు 6000 పెన్షన్ ఇవ్వాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు విలేకర్ల సమావేశంలో లింగంపల్లి రాజలింగం కూర రాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లవల్లి లో హరితహారం



గుమ్మడిదల, జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామంలో పల్లె ప్రగతిలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి కుమార్ గౌడ్,ఎంపీపీ సద్ది ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు,ఈ సందర్భంగా జడ్పిటిసి కుమార్ గౌడ్, ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ శంకర్,గ్రామస్తులతో కలిసి ఖాళీ ప్రదేశాల్లో హరితహారం మొక్కలు నాటారు.వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పెంపొందించేలా గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని జడ్పిటిసి,ఎంపీపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సంతోష్ కుమార్ కు పూల మొక్కను బహూకరిస్తున్న మద్ది యుగేంధర్ రెడ్డి



మేడిపల్లి, జులై6 (ప్రజాపాలన ప్రతినిధి) :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరగుట్టలో జరిగిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎంపీ సంతోష్ కుమార్, మల్కాజిగిరి పార్లమెంట్ టీఆర్ఎస్ ఇన్చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి అడవి ప్రాంతం వద్ద పెద్ద ఎత్తున హరితహార కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి గౌరవ పూర్వకంగా ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ కు పూల మొక్కను బహూకరించారు.

# ట్రింగ్ ట్రింగ్..పోస్టు పోస్టు

హైదరాబాద్ జులై 6 ప్రజాపాలన: ట్రింగ్ ట్రింగ్.. పోస్టు పోస్టుబీ ట్రింగ్ ట్రింగ్.. పోస్టు పోస్టు... పల్లె, పట్నం అనే తేడా లేకుండా పోస్టు అనే శబ్దం వినని వారు ఉండరనుకుంటా. ప్రపంచం సాకేతికంగా ఎంత ఎదిగినా! ఇ-మెయిల్ కనుగొన్నాక తపాల శాఖకు పనిలేదన్నారు కాని నేటికి తపాల శాఖ ఉత్తరాల బట్వాడ అనే వ్యవస్థ సజీవంగానే ఉన్నది. వాట్సప్, ట్విట్టర్, ఇన్-స్టాగ్రాం లాంటి న్యూ మీడియాలు ఎన్ని వచ్చిన తపాల శాఖ ఉత్తరాల బట్వాడ కొరకు నిత్యం ఎదురు చూసే వారెందరో ఉన్నారు. ఉద్యోగం కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నా! సర్టిఫికేట్స్ నఖలు అంటే హార్డు కాపీలు పంపించక తప్పదు. డ్రైవింగ్ లైసెన్స్,మనలను అన్ని చోట్ల అడిగే ఆధార్ కార్డు, ప్యాన్ కార్డు, పుస్తకాల పార్శిల్లు ఇలా చెప్పుకుంటూ పోతే చిట్టా శాంతాడంత అవుతది. వీటన్నింటిని మనందరి ఇల్లు ముందుకు వచ్చి అందించేది తపాల శాఖ అనేది నఘ్న సత్యం.కొన్ని ప్రైవేటు సంస్థలు కొరియర్ వ్యవస్థ పేర ఈలాంటి సేవలను కూడా అందిస్తున్నాయి. ప్రతి గ్రామము కూడలిలో, పట్టణ ప్రధాన వీధులలో, పెద్ద ఆఫీసుల ముందు, బస్సు స్టేషన్ లలో, రైల్వే స్టేషన్ లలో తాళం వేసి ఉన్న ఎర్రరంగుతో తపాల పెట్టె తప్పకుండా ధర్శనం ఇస్తుంది. రైల్వే భోగీలో కూడ ఈ సౌకర్యం అందుబాటులో ఉన్నది. తపాల సంచులను బస్సుల ద్వారా ఒక చోటు నుండి ఇంకొక చోటుకు చేరవేస్తారు. ఇంతటి చరిత్ర గల తపాల పెట్టెలు అనేక చోట్ల దీనావస్థలో కనిపిస్తున్నాయి. వాటికి చిన్నపాటి మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకొని వస్తే ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందనేది ప్రజల అభిప్రాయం. ఒక్క తపాల శాఖలోనే కాదు అన్ని శాఖలలో ఉద్యోగుల కొరత స్పష్టంగా కనిపిస్తుంది. తపాల శాఖ వ్యవస్థలో ఉన్న సంపదని నిరుపయోగంలో ఉంచకుండా వాటిని వినియోగంలోనికి తీసుకొని రావడం వల్ల ప్రజలు ఎక్కువగా తపాల శాఖ అందించే సేవలను ఉపయోగించుకునే అవకాశం ఉన్నది. ప్రయాణ ప్రాంగణాలలో (బస్సు స్టేషన్ లలో) ప్రధాన కూడలిలో, ఆఫీసుల వద్ద తపాల పెట్టెలు సక్రమంగా కనిపించడం లేదు. ఒకవేల ఉన్నా అవి జీర్ణావస్థలో ధర్శనమిస్తాయి. ఇలాంటి చోట తపాల సేవలను వినియోగించు కోవాలంటే ఎక్కడో దూరాన ఉన్న తపాల ఆఫీసుకు వెల్లక తప్పని పరిస్థితి. ఇలాంటి వాటిని గుర్తించి వాటిని వినియోగంలోకి తీసుకొని రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఎన్నో రోజులనుండి నిరుపయోగంలో ఉన్న ఈ తపాల పెట్టె సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల ప్రజా పరిషత్ కార్యలయ సముదాయం ముందు కనిపిస్తుంది.ఈ చుట్టు ప్రక్కల దాదాపుగా 12 ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. వీటిని దృష్టలో ఉంచుకొని ఆకాలం నాడు ఈ తపాల పెట్టెను ఇక్కడ ఉంచడం జరిగినది. ఎందుకు పనికి రాకుండా ఆఫీసు సముధాయాల ప్రధాన దారికి అడ్డంగా, ప్రైవేటు వాహనాల పార్కింగ్ సరసనదిష్టిబొమ్మలాదీనావస్థలోఒకపక్కకు ఒరిగి పోయి ఉన్నది.



## కరోనా కష్టం కాలంలో బోనకల్ గ్రామస్తులకు అండగా నిలిచిన మాజీ జెడ్పిటిసి భానోత్



బోనకల్, జులై 06, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా వైరస్ సెకండ్ వేవ్ ఆరంభంలో గ్రామంలో పాజిటివ్ కేసులు 100 మందికి పైగా దాటడంతో వైరస్ సోకిన బాధితుల్లోం అత్యధిక శాతం మంది పనికి పోలేక, ఇంట్లో పూట గడవక, బయటకు వచ్చే పరిస్థితి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో సొంత గ్రామానికి సేవ చేయాలనే సదుద్దేశంతో మే 23 వ తారీకు కరోనా వైరస్ సోకిన బాధితులందరికీ మూడు పూటలా ఉచిత భోజన సౌకర్యాన్ని అందించడం మొదలెట్టిన మాజీ జెడ్పిటిసి బానోతు కొండఒక్క రోజు ఒక్క పూట కూడా మిస్ కాకుండా ప్రతిరోజు సరైన సమయానికి తన టీం సభ్యుల చేత కొండ - అండ కార్యక్రమం ద్వారా కరోనా వైరస్ సోకిన బాధితులకు ఉదయం అల్పాహార విందు, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం భోజనం తో పాటు ఇమ్యూనిటీ పవర్ పెంచేందుకు కోడిగుడ్డును మరియు ప్రతి ఆదివారం మరల మధ్య మధ్యలో మాంసాహార విందును కరోనా బాధితుల ఇంటివద్దకే అందించారుముందుగా ఒక నెల రోజుల పాటు మాత్రమే భోజన సదుపాయాన్ని అందిస్తా మనీ అనుకున్న నెల రోజులు దాటినా కూడా బోనకల్లు గ్రామం లో కరోనా కేసులు తగ్గకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది అయినా బోనకల్ గ్రామంలో వైరస్ తగ్గేవరకు 44 రోజుల వరకు ఉచిత భోజన సౌకర్యాన్ని అందించారుఎవరూ ఊహించని విధంగా 44 రోజులపాటు కరోనా బాధితులకు సొంత గ్రామానికి అండగా నిలిచిన మాజీ జెడ్పిటిసి భానోత్ కొండ ను కరోనా వైరస్ సోకిన బాధితులతో పాటు, బోనకల్ గ్రామస్తులు, మండల ప్రముఖులు, అధికారులు, జిల్లా స్థాయి నేతలు మరెంతో మంది బానోత్ కొండ చేస్తున్న సేవలను మెచ్చుకొని మద్దతు పలుకుతూ కొండ - అండ కార్యక్రమానికి అండగా నిలుస్తూ.. బానోతు కొండాకు అభినందనలు తెలిపారుకొండ చేస్తున్న సేవలను గమనించిన ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారుఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూపుట్టిన గడ్డ కు అండగా నిలవాలనే సదుద్దేశంతో కరోనా కష్టకాలంలో వైరస్ సోకిన బాధితుల క్లిష్ట పరిస్థితులను గమనించి ఆర్థికంగా ఇబ్బంది అయినప్పటికీ మానవ సేవే మాధవ సేవగా భావించి 44 రోజులపాటు కరోనా బాధితులకు అండగా నిలిచి సొంత గ్రామానికి సేవ చేశానని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కొండ అండ కార్యక్రమానికి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. బోనకల్ గ్రామంలో కరోనా వైరస్ పూర్తిస్థాయిలో తగ్గింది కనుక కొండ అండ కార్యక్రమం ముగిసినట్లు ఆయన తెలిపారు. కొండ అండ కార్యక్రమానికి సహకరించిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానని భానోత్ కొండ తెలిపారు

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

### ధారూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి



వికారాబాద్ జూలై 06 ప్రజాపాలన బ్యూరో : రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధారూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి అన్నారు. మంగళవారం ధారూర్ మండల కేంద్రంలోని స్టార్ వేడుక వేదిక నుండి శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం వరకు సుమారు 2వేల మంది కాంగ్రెస్ కార్యకర్తలతో విజయ సంకల్ప్ పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏక వ్యక్తి పూజ ప్రధానంగా మారిందని విమర్శించారు. సిఎం కెసిఆర్ ఒంటెత్తు పోకడ, నియంతృత్వ పాలనలో ప్రజలు విసిగి పోయారని దెప్పి పొడిచారు. ప్రగతి భవనం ప్రవేశం మంత్రులకు, ఎంపిలకు, ఎమ్మెల్యేలకు దిక్కులేదని ఎత్తిచూపారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ధంకా మోగించనున్నదని వివరించారు. వికారాబాద్ జిల్లా కు చెందిన వ్యక్తి రాష్ట్ర పగ్గాలు చేపట్టిన సందర్భంగా ధారూర్ నుండి శ్రీ అనంత పద్మనాభ వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతపద్మనాభ సాక్షిగా రేవంత్ రెడ్డి సిఎం కావడం ఖాయమన్నారు. మాజీమంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మళ్ళీ మంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజ నర్సింహా, డిసిసిపి అధ్యక్షుడు టి.రాంమోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అరథ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

బాలాపూర్: జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: బాబు జగ్జీవన్ రావు వర్ధంతి వేడుకలులి సంఘ సంస్కర్త స్వాతంత్ర్య సమరయోధుడు, భారత్ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనలో యువత ముందు ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మంగళవారం నాడు సరూర్ నగర్ డివిజన్ లో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..... సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని సేవ చేశారాన్నారు. సంఘ సంస్కర్త స్వాతంత్ర్య సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయ సాధనలో యువత తో పాటు ప్రతి ఒక్కరూ ముందుటామన్నారు. ఈ కార్యక్రమంలో నల్లేంకి ధన్ రాజ్ గౌడ్, బండి మధుసూదన్ రావు, చిక్కుళ్ళ శివ ప్రసాద్, పెద్దపూర సైదులు, కిషోర్ కుమార్, సంతోష్, ఇమ్రాన్, రంజిత్, భవాని, ప్రవీణ్, హరీష్, కిరణ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 07, జులై 2021

# ఉపాధి వేతనాల్లో కులం లెక్కలు!

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణలు తీవ్ర కలవరానికి గురి చేస్తున్నాయి. ఉపాధి హామీ పథకం వేతన చెల్లింపులలో, అలాగే లేబర్ బడ్జెట్ ప్రతిపాదనల్లో మార్పులు చేస్తూ గ్రామీణాభివృద్ధి శాఖ ఈ ఏడాది మార్చి 2న ఒక సర్క్యులర్ విడుదల చేసింది. ఈ సర్క్యులర్‌లో సూచించిన మార్పులు, ఆ మార్పులు తీసుకొచ్చిన విధానంపై దేశవ్యాప్తంగా ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. కేంద్రప్రభుత్వ సర్క్యులర్‌లో సూచించిన మార్పుల సంగతి అర్థం కావాలంటే గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కార్మికుల వేతనాల చెల్లింపునకు సంబంధించి, మండల కేంద్రం స్థాయిలో జరిగే తంతు గురించి కొంత తెలుసుకోవాలి. కార్మికులు తమ వాటా పని పూర్తి చేసుకున్న తర్వాత వారి హాజరును ధ్రువపరచే మస్టర్లు, పని కొలతల వివరాలు మండల ఉపాధి హామీ కార్యాలయానికి చేరుకుంటాయి. అక్కడ కావాల్సిన తతంగం పూర్తి ఐన తర్వాత కార్మికులకు వేతనాలు చెల్లించమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ (నిధుల బదిలీ ఉత్తర్వులు, ఎఫ్‌టిఓ) జారీ చేస్తారు. పని జరిగిన సాధారణ క్రమంలో ఎఫ్‌టిఓల జారీ జరుగుతుంది. కేంద్రం ఎఫ్‌టిఓలను పాస్ చేసిన తర్వాత వేతనాలు కార్మికుల అకౌంట్‌లో జమ అవుతాయి. ఇప్పటి వరకు, కార్మికుల కులం ఆధారంగా ఎఫ్‌టిఓల జారీ జరగలేదు. అయితే గత ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త పద్ధతి ప్రకారం మండల స్థాయిలో ఫండ్ ట్రాన్స్ ఫర్ ఆర్డర్ జారీ చేసిన తర్వాత సాఫ్ట్‌వేర్ ఉపయోగించి ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాల ఎఫ్‌టిఓలుగా విభజిస్తారు. అలాగే ప్రతి సంవత్సరం గ్రామీణ ఉపాధి హామీ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి ఆమోదం కోసం పంపుతాయి. వాటిని లేబర్ బడ్జెట్ ప్రతిపాదనలు అని అంటారు. ఇకపై లేబర్ బడ్జెట్ ప్రతిపాదనలు పంపేటప్పుడు ఎస్సీ, ఎస్టీ ఇతర వర్గాలుగా ప్రత్యేకంగా విభజించి పంపాలని కేంద్రం, సర్క్యులర్‌లో పేర్కొంది. అంటే ఇక నుంచి ఉపాధి హామీ పథకంలో వివిధ సామాజిక వర్గాల ఆధారంగా (ఎస్సీ, ఎస్టీ, ఇతరులు) 'ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు' కార్మిక బడ్జెట్‌లు ఉంటాయి. దేశంలో ప్రజా సంఘాలు, వామపక్షాలు సాగించిన ఉద్యమాల ఫలితంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ఆవిర్భావం నుంచి కూడా పథకం అమలులో ప్రజా సంఘాలు చాలా చురుకైన పాత్ర పోషించాయి. అలాగే ఉపాధి హామీ పథకానికి నిధులు సమకూర్చేది కేంద్రం అయినా, దానిని అమలు చేసేది రాష్ట్రాలు. అలాంటిది రాష్ట్రాలతో కానీ, ప్రజా సంఘాలతో కానీ చర్చించకుండా, గోప్యంగా, హడావుడిగా మార్పులు తీసుకువచ్చారు. అలాగే ఈ ప్రతిపాదనల లక్ష్యం, తీసుకురావడం వెనుక హేతువు గురించి ఎక్కడా వివరించలేదు, ఈ సర్క్యులర్‌ను వెబ్‌సైట్‌లో పెట్టడం కూడా ఇప్పటి వరకూ జరగలేదు. ఉపాధి హామీ పథకాన్ని పర్యవేక్షించే ఒక ఉన్నత అధికారి మే నెలలో బయటపెట్టే వరకూ ఈ సర్క్యులర్ గురించి కార్మికులకు, ప్రజా సంఘాలకు తెలియలేదు. కేంద్రం తీసుకువచ్చిన మార్పులపై ప్రజా సంఘాలు కొన్ని ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దేశంలో కొన్ని (వెనుకబడిన) జిల్లాలకు మాత్రమే పరిమితం చేద్దామని బీజేపీ ప్రభుత్వం ఆలోచన చేసింది. కానీ సొంత పార్టీతో సహా ఇతర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నుండి వచ్చిన వ్యతిరేకత కారణంగా ఆ ప్రతిపాదనలు వెనక్కి తీసుకుంది. ఇప్పుడు కేంద్రం తీసుకువచ్చిన మార్పులతో మరల అలాంటి ప్రయత్నం చేస్తారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే కరోనా విపత్తు సమయంలోనూ, ప్రతి సంవత్సరం కరువు సంభవించినప్పుడు, ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఇతర ఉపాధి అవకాశాలు లేని వేసవి కాలంలో పని కల్పించి ఆదుకుంటున్న ఉపాధి హామీ పథకం అందరికీ అందుబాటులో లేకుండా పోతుంది. ఇది ఎస్సీ, ఎస్టీ కార్మికులకు మాత్రమే కాక అన్ని కులాల గ్రామీణ పేదలకు శరాఘాతంగా పరిణమిస్తుంది. ఇకపై ఈ వర్గాలకు ప్రత్యేక ఎఫ్‌టిఓలను జారీ చేయడం ద్వారా ఆ మేరకు సబ్ ప్లాన్ నిధులలో కోత విధించే అవకాశం ఉందన్న భయం ఉంది. ఇప్పటికే సబ్ ప్లాన్ నిధులు, చట్ట స్ఫూర్తికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు తమకు నచ్చిన పథకాల రూపంలో ఖర్చు చేస్తున్నాయి. కొత్త ప్రతిపాదనలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలపై ఇప్పటి వరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ బహిరంగంగా స్పందించలేదు. కానీ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఎన్ఎన్ సిన్హా మాత్రం ఒక వార్తా పత్రికతో మాట్లాడుతూ కేంద్రం కొత్తగా తెచ్చిన మార్పులపై భయాందోళనలు అనవసర మని, ఎస్సీ/ఎస్టీ కార్మికుల కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో తెలుసుకోవడానికే తప్ప ఈ మార్పుల వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని సెలవిచ్చారు. ఐతే మితిమీరిన సాంకేతిక పరిజ్ఞానం వాడకం వలన ఇప్పటికే ఉపాధి హామీ వేతనాల చెల్లింపు ప్రక్రియ చాలా సంక్లిష్టంగా మారింది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం సుమారు 860 కోట్ల రూపాయల వేతనాలు, వేతన చెల్లింపులలో సాంకేతిక సమస్యల వల్ల ఆగిపోయాయి. నిజానికి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వేతన చెల్లింపు పద్ధతులు సవరించబడిన ప్రతి సారీ కార్మికులకు అపారమైన నష్టం కలిగింది. వ్యవస్థ మారినప్పుడు ఉత్పన్నమైన సమస్యలు నెలలు లేదా సంవత్సరాలు పరిష్కారానికి నోచుకోకుండా ఉంటాయి. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వం 2017 డిసెంబర్‌లో ప్రవేశపెట్టిన నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ మేనేజ్ మెంట్ సిస్టం వలన ఏర్పడిన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. 4 సంవత్సరాలు గడచినా రెండు తెలుగు రాష్ట్రాలలో కార్మికులకు సుమారు 70 కోట్ల పై చిలుకు రూపాయలు కార్మికులకు ఇప్పటికీ అందలేదు. వాటిపై కార్మికులు ఎప్పుడో ఆశలు వదులుకున్నారు. అలాగే కొన్నాళ్లుగా జాతీయస్థాయిలో ఉపాధి హామీ పథకంలో ఎస్సీ కార్మికుల భాగస్వామ్యం క్రమంగా తగ్గుతున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఎస్సీ/ఎస్టీ కార్మికుల సంక్షేమం గురించి ప్రభుత్వం నిజంగా ఆందోళన చెందుతుంటే, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవాలి. వేతనాలు తక్కువగా పడడం, సమయానికి వేతనాలు చెల్లించకపోవడం, సాంకేతిక సమస్యల వలన వేతనాలు ఆగిపోవడం కార్మికులు ఉపాధి హామీ పని పట్ల ఆసక్తి చూపించకపోవడానికి ప్రధాన కారణాలని మా పరిశీలనలో తేలింది. ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. కేంద్రం, ఉపాధి హామీ వేతనాల విడుదలలో తీవ్ర జాప్యం చేస్తుంది. ఉదాహరణకు జార?ండ్ రాష్ట్రంలో 2021%--%22లో ఉపాధి హామీ కార్మికులకు వేతనాల విడుదలకు సగటున 26 రోజులు తీసుకుంటున్నట్లు మా పరిశీలనలో తేలింది. ఇక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఐతే ఆ సమయం 26 రోజులకంటే ఎక్కువని మా ప్రాథమిక అంచనా. అంటే అర్థం కరోనా మహమ్మారి రెండవ తరంగం వలన గ్రామీణ భారతదేశం కునారిల్లుతున్న సమయంలో కూడా కేంద్ర ప్రభుత్వం వేతనాలను విడుదల చేయడం లేదు, సరికదా చట్టం నిర్దేశించినట్లు ఆలస్యపు పరిహారం కూడా చెల్లించడం లేదు. 2020%--%21లో దేశ వ్యాప్తంగా వేతనాల చెల్లింపుల్లో జరిగిన జాప్యం వలన 28 లక్షల రూపాయల ఆలస్యపు పరిహారం కార్మికులకు అందితే అందులో తాము చేసిన ఆలస్యానికి కేంద్రం ప్రభుత్వం చెల్లించింది 'సున్నా'. మున్నెప్పుడూ లేనట్లుగా ఈ సంవత్సరం జూన్ నెలలో ఉపాధి హామీ వేతనాల బకాయిలు తెలుగు రాష్ట్రాల్లో రూ.2000 కోట్లు దాటిపోయాయి. ఆలస్యపు పరిహారం చెల్లించకపోవడం స్వరాజ్ అభియాన్ వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 2018 మే 18 నాటి సుప్రీంకోర్టు ఉత్తర్వులకు కూడా వ్యతిరేకం. ఈ పరిస్థితులలో కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన సవరణలు వెంటనే వెనక్కు తీసుకోవాలి. విపత్తు సమయంలో హేతుబద్ధత లేకుండా, ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రయోగాలు చేయడం మానుకోవాలి. ఈ నేపథ్యంలో పని చేసిన 15 రోజుల లోపు వేతనాలు జమ చేయడం, లేని పక్షంలో నిరుద్యోగ భృతి చెల్లించడం జరగాలి. వేతనాలను కనీస వేతనాల చట్టం నిర్దేశించిన స్థాయికి పెంచడం చేయాలి. కరోనా విపత్తు కారణంగా ఉపాధి హామీ పని దినాలను 150 రోజులకు పెంచాలి.నిని కోరుతున్న ప్రజలందరికీ ఉపాధి హామీ పథకం సార్వత్రికంగా అందుబాటులో ఉండాలి, సాంకేతిక వ్యవస్థలను మరింత క్లిష్టతరం చేయకుండా చట్టంలో పేర్కొన్న కాల పరిమితిలో చెల్లింపులు అన్నీ కార్మికులకు జమ చేయాలి. ఈ దేశ ప్రజలకు గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన వాగ్దానాల్ని నిలబెట్టడానికి ప్రధాన మంత్రి చొరవ తీసుకోవాలి, కరోనా విపత్తు సమయంలో వాటి అవసరం మరింతగా ఉంది. లేదంటే 'గ్రామీణ ఉపాధి హామీ పథకం అంటే గుంతలు తవ్వడం, తవ్విన వాటిని పూడ్చడం' అని 2014లో పార్లమెంట్ సాక్షిగా ఉపాధి హామీ పథకాన్ని ఎద్దేవా చేసిన ప్రధానమంత్రి ఇంకా అదే అభిప్రాయంతో ఉన్నారని ప్రజలు భావించే అవకాశం ఉంది.

# నలిగి పోతున్న టి ఆర్ ఎస్ కార్యకర్తలు

## డియర్ కెసిఆర్ గారు!

ఒక డౌట్ వచ్చింది. ఇప్పుడు ఒకాయన ఒక పార్టీలో పోటీ చేస్తాడు గెలుస్తాడు. అతను టిఆర్ఎస్ లో కలుస్తాడు .అక్కడ మరొకాయన టిఆర్ఎస్ తరఫున పోటీ చేస్తాడు.ఓడిపోతాడు. గెలిచిన ఆయన టిఆర్ఎస్ లో చేరినాడు . అప్పుడు ఆ నియోజకవర్గంలో టిఆర్ఎస్ కోసం పనిచేసిన కేడర్ ఏమైపోవాలి? నిన్నటిదాకా రకరకాల విమర్శలు చేసిన కార్యకర్తలు , తలలు పగలకున్న వాల్లు కొత్తగా చేరిన వేరే పార్టీ తరఫున గెలిచి టిఆర్ ఎస్ లో కలిసి నపుడు అతనితో కలవడానికి మొహం చెల్లదు. ఆ ఎమ్మెల్లే పార్టీకి బాస్ కాబట్టి

కెసిఆర్ దండాలు పెడతాడు కాని స్థానిక టిఆర్ ఎస్ కేడర్ ను అలా చూడడు. ఎందుకంటే ఆయనను గెలిపించిన కేడర్ వేరే వుంటుంది. వారికి ప్రాధాన్యత ఇస్తాడు. టిఆర్ ఎస్ తరఫున పోటీ చేసిన నాయకుడిని పార్టీ ఏదో స్థాయిలో సర్దుబాటు చేస్తుంది. కాని స్థానిక టిఆర్ ఎస్ కార్యకర్తలు తమ సొంత పార్టీలో రెండో శ్రేణి పౌరులుగా వివక్షకు, అణిచివేతకు శీతకన్నుకు గురవుతారు. వాళ్ళ ప్రయోజనాలు పరపతి ఏం కావాలి? వారి ప్రోజనాలు ఎవరు తీరుస్తారు?

ఏమంటే వేరే పార్టీ నుంచి వచ్చిన ఆయనకు వేరే కేడర్ ఉంటుంది కదా! మరి చిన్న చిన్న పదవులు టిక్కెట్లు , కాంట్రాక్టులు,ఎంపీ ఫండ్స్, ఎమ్మెల్లే ఫండ్స్ , ప్రభుత్వ నిధుల కెటాయింపులలో ప్రాధాన్యతలు ఎవరికి ఎలా ఇస్తారు?

అక్కడ అభ్యర్థి ఓడిపోయాడు. ఓడిపోయినా టిఆర్ఎస్ కేడర్ ఉంటుంది. ఆ కేడర్ కు ప్రాధాన్యత

ఇవ్వకపోతే టిఆర్ఎస్ మొత్తం శిథిలమై పోతుంది కదా! వాళ్ల బతుకు లు ఏం కావాలి ? కొత్తగా చేరిన నాయకుడి కి చెంచాగిరి కొట్టినా నమ్మడు. కొత్తగా చేరిన ఆయన తన అనుచరులకు ఇస్తాడు. అలా ఇవ్వక పోతే ఆయనకు సొంత కేడర్ మిగలదు. అందువల్ల వారిని కాపాడుకుంటాడు. మరి కొత్తగా చేరిన ఆయన తన వారికి ఇస్తే మొదటి నుంచి టిఆర్ఎస్ లో పనిచేసిన కేడర్కు ఏమి దక్కుతుంది? వివిధ పదవులు, హొదాలు, పార్టీ ప్రమోషన్లు ఇవ్వడంలో వారు వెనక్కి నెట్టి వేయబడుతారు. అణిచివేతకు, అవమానాలకు, వివక్షకు గురవుతారు. వేరే పార్టీ నుంచి వచ్చిన ఎమ్మెల్లేకు ,అంతదాక పరస్పరం కొట్లాడుకున్న అతని కేడర్ కు

వాళ్ళు ఎవరి కి ఎలా ముఖం చూపించాలి? ముందే గ్రామాలలో ఫాక్షన్ గ్రూపులు ఉంటాయి . ఒకే పార్టీలో కొత్త పార్టీ పాత పార్టీ మనుషులు కలిసి ఎలా ఉంటారు? ఎలా కలిసి పని చేస్తారు? ఆ కొట్లాటలు ఎలా పరిష్కరించినా టిఆర్ ఎస్ కేడర్ కు సరైన న్యాయం జరగదు. చిన్న చిన్న పదవులైనా ప్రతిష్టాత్మకంగా మారుతాయి. ఆ పదవులను ఎలా వంచుకుంటారు? ఎలా పరిష్కరించుకుంటారు? పాత( కేడర్ )వాళ్ల అభివృద్ధి జీవితాలు నాశనం పదహారు పాల్లేనా? ఈ కేడర్ అంతా బీసీ ఎస్సీ ఎస్టీ లే అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు . విలువలతో విశ్వాసంతో నాయకులతో ఉండేది వీరే . అగ్రకులాల వారు ఎవరైనా ఉంటే వాళ్ళు వేరే చూసుకునే అవకాశం ఉంది. నష్టపోయేది అంతా బి సి ఎస్సీ ఎస్ టి రెండో శ్రేణి నాయకత్వమే. ఇలాంటి పరిస్థితుల్లో వీరిని ప్రమోట్ చేసుకోవడం ఎలా? నేడు ఎమ్మెల్యేను సింగిల్ విండో హెూల్ అండ్ సోల్ నాయకత్వం గా అన్ని వారి ద్వారానే జరగాలనే పద్ధతి కొనసాగుతున్నది. వినడానికి ఈ పద్ధతి బాగానే ఉంటుంది .కానీ ఆచరణ వేరుగా ఉంటుంది . భిన్న ఫలితాలు ఇస్తాయి. ప్రతి ఊర్లో ప్రతి దశలో కనీసం ముగ్గురు కార్యకర్తలు ప్రతి విషయంలో పోటీపడతారు. మూడు గ్రూపులు అనివార్యం. కులాలు ,ఆశలు నిరీక్షణ వివక్షలు మూడు గ్రూపులను అనివార్యం చేస్తాయి ఎమ్మెల్యే ఏక గవాక్షం వల్ల తన గ్రూపుకు ప్రాధాన్యత ఇస్తాడు.

మిగతా రెండు గ్రూపులు అణిచివేయబడతాయి. నిరాదరణకు గురి అవుతాయి. వెనక్కి నెట్టి వేయబడతాయి. క్రమంగా వారు ఇతర పార్టీల వైపు వెళ్లిపోతుంటారు. అక్కడ ఇతర పార్టీలలో వారి సీనియారిటీ లెక్కకు రాదు. చిత్తశుద్ధితో టిఆర్ ఎస్ పార్టీని నమ్ముకున్న వీరంతా ఏమై పోవాలి ? వారి ప్రమోషన్లు , ఎదుగుదల, అవకాశాలు, భవిష్యత్తు, అభివృద్ధి, మొత్తం దెబ్బతింటున్నాయి ఇలా తెలంగాణ రాష్ట్రంలో

సుమారు 60 -70 నియోజకవర్గాల్లో కొనసాగుతున్నది. ఈ వైరుధ్యాన్ని టిఆర్ఎస్ పాత కేడర్ను కాపాడుకుంటూ ప్రమోట్ చేసుకుంటూ రావడానికి ఏవైనా మార్గదర్శకాలు ఉన్నాయా! అవి వివరించండి. రాబోయే ఎన్నికల్లో ఇది సీరియస్ సమస్య. నియోజకవర్గాల్లో ఇప్పటికే ఇది ప్రమాదకర స్థాయికి చేరుకొన్నది దీనికి తోడు నిరుద్యోగ సమస్య. . ఎమ్మెల్యే ఇష్టారాజ్యం కొనసాగుతున్నది. వీరు అగ్రకుల ఎమ్మెల్యేలని ఇతర పార్టీల నుండి వచ్చి చేరిన వారని వేరే చెప్పనవసరం లేదు. బాధపడుతున్నది దెబ్బతింటున్నది నిజాయితీపరులైన విలువలు కలిగిన నిబద్ధత కలిగిన బీసీ ఎస్సీ ఎస్టీ లే అని మరిచిపోరాదు.

దీన్ని పరిష్కరించకపోతే ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సంస్కృతి వలె ఆయా గ్రూపులు, ఓడిన ఎమ్మెల్యే ,గెలిచిన ఎమ్మెల్యే గ్రూప్ లు, ఆయా కులాల గ్రూపులు పరస్పరం ఒకరినొకరు ఓడించే కృషి చేస్తారు . దీనిని సామరస్యంగా ఎలా పరిష్కరించు పాటు కోవాలి?

సబితా ఇంద్రారెడ్డి వంటి వారు, స్పీకర్ మధుసూదనా చారిమీద గెలిచిన వారు... వారి నాయకత్వం కోసం టిఆర్ఎస్ కేడర్ను నాయకత్వాన్ని తొక్కేసి తమ కేడర్ను పెంచుకుంటారు బలపరచు తీసుకుంటారు. ఇతర పార్టీల నుంచివచ్చి చేరిన వాళ్ళతో ప్రతి చోట ఈ సమస్య ఉత్పన్నం అవుతున్నది. ఇది చాప కింద నీరులా కనపడకుండా విస్తరిస్తున్నది. ఇలా చూసినపుడు జంప్ జిలానీలు, ఆయారాం గయారాంలు పార్టీకి వాపే తప్ప బలుపు కాదు. తన సొంత కేడర్ ను పోగొట్టుకుంటేఅక్కడ పార్టీ మిగలదు. తమ సీనియారిటీ ప్రాధాన్యతలు ప్రాధాన్యతలు, ప్రమోషన్లు అందినపుడే వారిలో ఉత్సాహం ఉంటుంది. ఇలాంటి వారందరిని సమన్వ పరుచుకొని సమతుల్యత సాధించడానికి అధిష్టానం తరఫున ప్రత్యేక కృషి జరగాలి. స్పీకర్ మధు సూదనాచారి వంటి వారి కేడర్ ను కాపాడుకోవడానికి , బలోలోపేతం చేయడానికి అధిష్టానం ఇంచార్జీలను నియమించాలి. ఇలా సమర్థులైన ఎందరో ఏ పని అప్పగించక గత రెండున్నరేళ్లుగా ఐడిల్ గా ఉండి పోతున్నారు. వారికి పని కల్పించాలి. కేడర్ కు అందుబాటులో ఉండాలి. ఎప్పటికప్పుడు శిక్షణా తరగులు నిర్వహించాలి. నాయకత్వ సామర్థ్యాలు పెంచాలి. లేని ఎడల పార్టీ గిడస బారిపోతుంది. ఆయారాం గయారాంలతో పార్టీ కప్పల తక్కెడగా మారుతుంది. టిఆర్ ఎస్ నాయకత్వం తమ స్వంత కేడర్ ను కాపాడుకోవాలి. ఎదిగించుకోవాలి. లేని ఎడల గాలికి కొట్టు కొచ్చిన నాయకులుగా మిగిలి పోతారు. కెసిఆర్ గారూ! టిడీపీలో, తెలంగాణ రాషట్ర ఉద్యమంలో ఇచ్చిన కేడర్ శిక్షణా తరగతులు, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ అభివృద్ధి అనుభవాలు నాకన్నా మీకే ఎక్కువ తెలుసు.

బీసీ ఎస్సీ ఎస్టీ నాయకత్వాన్ని అభివృద్ధి పరిచి టిఆర్ ఎస్ పార్టీని కొత్త జవ సత్వాలతో కొత్త స్వరూప స్వభావాలతో బలోపేతం చేయడం అవసరం. వేరే పార్టీలో గెలిచి వచ్చిన వారి సేవలు పొరుగు సేవల వంటివి. వారు తమ సేవ ప్రయోజనాలే చూసుకుంటారు. ఇప్పటికే టిఆర్ ఎస్ పార్టీ తెలంగాణ టీడీవీ పార్టీ మారిపోయింది తప్ప దాని ఉద్యమ స్వభావం కోల్పోయిచాలా కాలవే అయింది . మీరే స్వయంగా చిఆర్ ఎస్ ఇక ఫక్తు రాజకీయ పార్టీ యే. అన్ని పార్టీలవంటిదే అని ఎందుకన్నారో గాని ప్రజలే ఇంకా ఉద్యమ పార్టీ అని, ఉద్యమ నాయకుడని భ్రమల్లో, విశ్వాసంలో బతుకుతున్నారు. కలగూర గంప గా మారిన పార్టీ నిర్మాణం , లేదా చతికిల పడిన పార్టీ నిర్మాణం నూతన జవ సత్వాలతో ఎదగడం అవసరం. ఇతర పార్టీలు బలపడే క్రమం గమనించి ముందుకు ఉరకడం అవసరం .నలిగి పోతున్న టీఆర్ ఎస్ కార్యకర్తలకు ఆశా దీపమై వెలుగొందడం అవసరం..

**బి.ఎస్.రాములు**
**8331966987**

# యుపిలో నిశ్శబ్ద విప్లవం

వచ్చే ఫిబ్రవరిలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించే దిశగా అడుగులు వేస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం అక్కడ సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నియోజకవర్గాలు రాయబరేలి, అమేథిలకు వెళ్లేందుకు కూడా ప్రజలు నానా కష్టాలు పడాల్సి వచ్చేది. వందలాది గ్రామాలలో సరైన రహదారులు, పాఠశాలలు లేని పరిస్థితి ఉండేది. అనేక గిరిజన గ్రామాల్లో ప్రజలకు ఓటింగ్ హక్కులు కూడా ఉండేవి కావు. ఉపాధి అవకాశాలు లేక యువత వేరే రాష్ట్రాలకు తరలివెళ్లాల్సి వచ్చేది. 2017 తర్వాత అక్కడ పరిస్థితులు మారిపోయాయి. అమేథీ, రాయబరేలీలకే కాక అనేక ప్రాంతాలకు వెళ్లేందుకు ఇప్పుడు అద్భుతమైన రహదారులు కనిపిస్తాయి. పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడుతున్నాయి. ఉత్తర ప్రదేశ్ అంటేనే నేరాలకు నిలయమనే అభిప్రాయం ఇప్పుడు మారిపోతున్నది. గత నాలుగేళ్లుగా అక్కడ ఒక్క మత కలోల్లమూ, కులఘర్షణా జరగలేదు. శాంతి భద్రతలకు భంగం కలిగించేవారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం, జీరో టాలరెన్స్‌ను ప్రకటించడంతో సంఘ వ్యతిరేక శక్తులు అదృశ్యమయ్యే పరిస్థితి ఏర్పడింది. అనేక మంది నేరస్థులు జైలు పాలు కావడమే కాక, కరడుగట్టిన 33 మంది గాంగ్‌స్టర్‌లు ఊచలు లెక్కపెడుతున్నారు. స్టేషన్లలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచారు. జాతీయ క్రైమ్ రికార్డ్ బ్యూరో గణాంక వివరాల ప్రకారం అనేక రాష్ట్రాలలో కంటే ఉత్తరప్రదేశ్‌లో శాంతి భద్రతల పరిస్థితి మెరుగైంది. ఉత్తరప్రదేశ్ ఈ నాలుగేళ్లలో దేశానికే అభివృద్ధి ఇంజన్‌గా మారింది. స్థూల దేశీయోత్పత్తి రీత్యా భారత దేశంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉత్తరప్రదేశ్ గుర్తింపు చెందింది. నిరుద్యోగం చాలా వరకు తగ్గిపోయింది. పెట్టుబడులు పెరగడంతో తలసరి ఆదాయం కూడా పెరిగింది. దేశంలో అత్యధిక జనాభాగల రాష్ట్రం అయినప్పటికీ ఉత్తర ప్రదేశ్‌లో స్థూల దేశీయోత్పత్తి 8.43 శాతం, నికర దేశీయోత్పత్తి 8.42 శాతం పెరిగింది. 2021 ఫిబ్రవరి నాటికి ఉత్తరప్రదేశ్‌లో విద్యుదుత్పాదనా సామర్థ్యం 27,409.40 మెగావాట్లకు పెరిగింది, ఐటీ, వ్యవసాయ ఆహారోత్పత్తులు, ఇంజనీరింగ్, క్రీడా వస్తువులు, జౌళి, బయోటెక్నాలజీ రంగాల్లో ఉత్తరప్రదేశ్ భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోంది. నాలుగేళ్ల క్రితం యుపిలో రెండే ఎక్స్‌ప్రెస్ హైవేలుండేవి. ఇప్పుడు పదికి పైగా ఎక్స్‌ప్రెస్ వేలు శరవేగంతో అభివృద్ధి చెందాయి. రూ.22,500 కోట్లతో చేపట్టిన 341 కి.మీ పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టు కేవలం 30 నెలల్లో దాదాపు 95 శాతం పూర్తి కాగా జులై నెలాఖరులో ప్రధాని దాన్ని ప్రారంభిస్తున్నారు. ఎక్స్ ప్రెస్ వేలు యుపి సామాజిక ఆర్థిక జీవనంలో అత్యద్భుత మార్పులను తేబోతున్నాయని, ఇది 'నిశ్శబ్ద విప్లవం' అని ఆర్థిక వేత్తలు ప్రశంసిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో వ్యవసాయ రంగానికి లభిస్తున్నంత ప్రాధాన్యత దేశంలో మరే రాష్ట్రంలోనూ లభించడం లేదంటే అతిశయోక్తి కాదు. యుపిలో రైతులకు ఇవాళ్టి వరకు రూ.75,984 కోట్ల మేరకు ప్రత్యక్ష నగదు బదిలీలు జరిగాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 2018-19లో 52.12 లక్షల టన్నుల గోధుమలను కనీస మద్దతు ధరకు సేకరించింది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి జూన్ 15 వరకు రెండున్నర నెలల కాలంలోనే 51.05 లక్షల టన్నుల గోధుమలను కనీస మద్దతు ధరకు సేకరించి తన రికార్డును తాను బ్రద్దలు కొట్టింది. 'మీరు ధాన్యం సేకరణకు లక్ష్యాలు ఏమీ పెట్టుకోకండి. ఉధృతంగా ధాన్యాన్ని సేకరించండి' అని యోగీ ఆదిత్యనాథ్ అధికారులను ఆదేశించడంతో లక్ష్యాలకు అతీతంగా అక్కడ ధాన్యం సేకరణ జరుగుతోంది. పౌరసరఫరా శాఖ మాత్రమే కాక మండీ పరిషద్, భారత ఆహార సంస్థతో పాటు ఏడు కొనుగోలు ఏజెన్సీలను ప్రభుత్వం రంగంలోకి దించింది. ధాన్యం సేకరణ కేంద్రాలను 5వేలనుంచి 6వేలకు పెంచారు. ఎంఎస్‌పి ధరను క్వింటాల్‌కు రూ.1925 నుంచి రూ.1975కు పెంచారు. దళారులను నిర్మూలించి ఆన్ లైన్ టోకెన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. కొవిడ్ రెండో ప్రభంజన సమయంలో కూడా రోజుకు లక్ష టన్నుల చొప్పున గోధుమలు కొనుగోలు చేయడంతో రైతులు ఆనందభరితులవుతున్నారు. అంతేకాదు, మొట్ట మొదటి సారి ఒకే దేశం, ఒకే కనీస మద్దతు ధర, ఒకే డీబీటీ క్రింద కనీస మద్దతు ధరకు గోధుమలను కొనుగోలు చేసిన 72 గంటల్లోనే రైతుల ఖాతాలకు చెల్లింపులు బదిలీ అయ్యాయి. గత నాలుగేళ్లలో చెరకు రైతులకు రూ.లక్షన్నరకోట్లు చెల్లించారు.

# కేటీఆర్, ప్రజాప్రతినిధుల సమక్షంలో బాబు జగ్జీవన్ రామ్ ఫ్లై ఓవర్ ప్రారంభించిన కార్మికురాలు శివమ్మ



కూకట్ పల్లి: (ప్రజాపాలన) బాలనగర్ నర్సాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో రూ.387 కోట్లతో 1.13 కిలోమీటర్ల మేర ఆరు లేన్లతో నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్ ను మంగళవారం పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేసి గత రెండేళ్లుగా ప్రాజెక్టులో పని చేసిన కార్మికురాలు శివమ్మ చేతుల మీదుగా మంత్రులు మల్లారెడ్డి గ, తలసాని శ్రీనివాస్ యాదవ్ , ఎమ్మెల్సీలు పివి సురభీ వాణి దేవి , శంభీపూర్ రాజు , నవీన్ రావు , ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణా రావు , కేపి వివేకానంద్ , మేయర్ గద్వాల విజయ లక్ష్మీ , డిప్యూటీ మేయర్ లత శోభన్ రెడ్డి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ బాలనగర్ ప్రజల 40 సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు. ట్రాఫిక్ సమస్యతో నిత్యం బాలానగర్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ రోడ్డు ద్వారా వెళ్లేవారికి కనీసం 30 నిమిషాల పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పలేదని అన్నారు. ఇప్పుడు ఈ ఫ్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తొలగిపోతాయని చెప్పారు. అదే విధంగా బాలానగర్ ఫ్లై ఓవర్‌కు బాబు జగ్జీవన్ రామ్ ఫ్లై ఓవర్‌గా నామకరణం చేయాలని ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఆ పేరునే ఖరారు చేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. అందుకు సంబంధించి అతి త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్ఆర్డీపీ (వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి ప్రణాళిక) ద్వారా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా వేల కోట్లతో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మిస్తున్నామని అన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ సంయుక్తంగా కలిసి బ్రహ్మాండమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. తెలంగాణలో లక్షలాది మంది కార్మికులు మన ప్రాజెక్టుల్లో నిమగ్నమై పని చేస్తున్నారని, వారిని గౌరవించుకోవలనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనకు అనుగుణంగా ఈరోజు ఈ ప్రాజెక్టులో గత రెండు సంవత్సరాలుగా పని చేసిన వనపర్తి జిల్లాకు చెందిన శివమ్మ అనే కార్మికురాలి చేతుల మీదుగా ఫ్లై ఓవర్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ అధికారులు బిఎం సంతోష్ (ఐఎఎస్), బిఎల్ఎన్ రెడ్డి, జోనల్ కమిషనర్ మమత, స్థానిక కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి జీవికి మెరుగైన ఆరోగ్యం అందించాలి

మంచిర్యాల టౌన్,జూలై06,ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లో మంగళవారం రోజున ప్రపంచ జూనోసెస్ డే,జంతువుల నుండి మానవులకు సంక్రమించే వ్యాధి రోజు సందర్భంగా ఆరోగ్య హక్కు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వేదిక అధ్యక్షుడు,అడ్వకేట్ ఆర్.ఎల్.మోతె మాట్లాడతూ.జంతువుల నుంచి మనుషులకు బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవుల ద్వారా సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులుగా,ఆంత్రాక్స్, బర్డ్ ఫ్లూ, చింపాంజీలు, ఎబోలా, రేబిస్ మొదలగునవి పరిగణిస్తారన్నారు. ఈ వ్యాధుల పట్ల ప్రజలను చైతన్య పరచడమే జూనోసెస్ డే ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన అన్నారు.నేడు మానవాళి ని శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కరోనా మహమ్మారి కూడా గబ్బిలాల నుంచి సంక్రమించినట్లు తేలిందన్నారు. జంతువుల నుంచి మానవుడికి సంక్రమించే ఈ తరహా వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటం అవసరమన్నారు. వ్యాధులను అరికట్టాలంటే పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలన్నారు,మన చుట్టూ ఉన్న జంతువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతిఒక్కరం కృషి చేయాలన్నారు ప్రభుత్వాలు జూనోటిక్ వ్యాధుల పట్ల చైతన్యం కలిగించాలన్నారు. ప్రతీ జీవి స్వేచ్ఛ గా, ఆరోగ్యం గా మనుగడ సాగించేలా ప్రభుత్వాలు భద్రత కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నంది పాటి రాజు, సభ్యులు సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



బాలాపూర్: జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు అని కొనియాడారు బిజెపి సీనియర్ నాయకులు మాజీ సింగిల్విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంగళవారం నాడు బి ఎం సి జనరల్ సెక్రటరీ జోరాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన బాలాపూర్ లో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ..... ఏక్ దేశ్ మే దో విదాన్, దో ప్రధాన్ ధో నీషాన్ నహి చలేంగే అని నినదించి, సమున్నత సమైక్య భారత కోసం పోరాటం చేసిన మహోన్నత దేశభక్తుడని అన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి, జిల్లా నాయకులు మద్ది రాజశేఖర్,బ్యాంక్ డైరెక్టర్లు కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు దొడ్డి శ్రీశైలం,పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి కొంతం ప్రకాష్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతి లో కార్పొరేషన్ అభివృద్ధికి ప్రజలే మార్గదర్శకులు



బాలాపూర్, జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: సమాజ అభివృద్ధికి ప్రజలే మార్గదర్శకులని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ డివిజన్ పరిధిలోని నవయుగ కాలనీ అధ్యక్షులు మురళి చారి అధ్యక్షతన జరిగిన హరితహారం కార్యక్రమానికి మంగళవారం నాడు స్థానిక కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డితో పాటు ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ....ప్రజల సహకారంతోనే కార్పొరేషన్ అభివృద్ధి, ప్రజలను ఉద్దేశించి సమాజ అభివృద్ధికి ప్రజలే మార్గదర్శకులు అన్నారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు చెప్పారు. పార్టీలకు అతీతంగా కార్పొరేటర్లు అందరూ పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒకటవ డివిజనులో అభివృద్ధి పనులకు సాధారణ నిధుల నుండి పదిలక్షలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల ఆశీస్సులతో బడంగపేట కార్పోరేషను అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు. నవయుగ కాలనీలోని మహిళాభవన్ చుట్టూ రక్షణ తీగ ఫెన్సింగ్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. స్థానిక కార్పోరేటరు పెద్దబావి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... తన డివిజన్ లో 12 కాలనీలలో మరింత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. సాయి విహార కాలని అధ్యక్షులు కోలా శ్రీనివాస్, టి యస్ ఆర్ నగర్ కార్యదర్శి ఎస్ అశోక్ చక్రవర్తి మాట్లాడుతూ..... కాలనీలో భూగర్భ మురుగు నీటి పైప్ లైన్, సిమెంట్ రోడ్లు వంటి సమస్యలను పరిష్కరించాల్సిందిగా మేయర్ కు మెమోరాండమును కాలని సభ్యులతో కలిసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఇ. బిక్కు నాయక్, సాయివిహార్ కాలనీ అధ్యక్షులు కోలా.శ్రీనివాస్, టి.యస్.ఆర్ నగర్ కార్యదర్శి యన్.అశోక్ చక్రవర్తి, కాలని సభ్యులు ఎన్. శ్రీధర్ , కృష్ణమాచారి, జయరాజ్, వేణుగోపాల చారి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగిరి ఆలయంలో టెండర్లు



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీ మత్స్య గిరి లక్ష్మి నృసి%శీ%హ స్వామి దేవస్థానం గుట్టపైన మంగళవారం టెండర్ బహిరంగ వేలంలు నిర్వహించారు, 16.7.2021 నుండి 15.7.2022 వరకు 1 సంవత్సరము సీల్డ్ టెండర్/బహిరంగ వేలం లైసెన్స్ రైట్ నిర్వహించుటకు 1.వాహన పూజ సామాన్ల అమ్ము కొనుటకు 7 లక్షల 03001 వేల రూపాయలకు మత్స్య గిరి గుట్ట కె నరేందర్, 2.కొబ్బరి చిప్పలు సమాకుర్చుకోనుటకు 4 లక్షల 51516 వేల రూపాయలకు.మత్స్య గిరి గుట్ట డి రవి కుమార్, 3.ఫోటో స్టూడియో నిర్వహించుకోనుటకు 79999 వేల రూపాయలకు వెంకటాపురం బి మదుకర్ యదవ్, 4.పూలు పూలదండలు అమ్ముకోను 1 లక్ష 20199 వేల రూపాయలకు భువనగిరి ఇ శ్రీధర్ పాట పాడి తీసుకున్నారు. మిగిలిన టెండర్ల వాయిదా పడినవి. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మహేందర్ కుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి కె.రవి కుమార్,ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి,ధర్మ కర్తలు, పాటదారులు,ఆలయ అర్చకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి:మేయర్ జక్క వెంకట్ రెడ్డి



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నగర మేయర్ జక్కవెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా 6వ రోజు 2వ డివిజన్ పంచవటి కాలనీలో, 9వ డివిజన్,10వ డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ల ఆధ్వర్యంలో జరిగిన డివిజన్ కమిటీ సమావేశాలలో ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్రర శివ కుమార్ గౌడ్, కమిషనర్ శ్రీనివాస్ పాల్గొని కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, శానిటేషన్, వీధిదీపాలు, త్రాగునీరు మొదలగు విషయాలపై కమిటీ సభ్యులతో చర్చించారు. తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, కాలనీలలో ప్రతిఒక్కరు తమ ఇంటి ముందు వీలైనన్ని మొక్కలు పెంచుకోవలని సూచించారు, అనంతరం కాలనీ వాసులు, డివిజన్ కమిటీ సభ్యులతో కలిసి వివిధ కాలనీలతో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రగతి ప్రత్యేక అధికారి లింగస్వామి, మున్సిపల్ డి ఈ శ్రీనివాస్, వాటర్ వర్క్స్ డిజియం కార్తిక్ రెడ్డి, కార్పొరేటర్లు కె.సుభాష్ నాయక్, బచ్చ రాజు, వీరమల్ల సుమలత, మున్సిపల్ ఏఈ వినీల్ కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ సత్యనారాయణ రెడ్డి, నాయకులు వీరమల్ల సత్యనారాయణ, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాలలో జెసిబితో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న టీఆర్ఎస్ నాయకులు బొమ్మక్ బాలయ్య



మేడిపల్లి, జులై6 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ వెస్ట్ బాలాజీ హిల్స్ కాలనీలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొమ్మక్ బాలయ్య డివిజన్ టీఆర్ఎస్ నాయకులతో కలిసి జెసిబితో రోడ్డుకు ఇరువైపులా, ఖాళీ ప్రదేశాలలో నెలకొన్న చెత్త చెదారంతో పాటు పిచ్చి మొక్కలను పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ డివిజన్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు వెల్లంకి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి బైర బోయిన మల్లేశ్, కోశాదికారి ఉన్నం వెంకటేశ్, నాగరాజు, చక్రవర్తి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి పట్టణ కేంద్రంలో మంగళవారం జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాలోని ప్రతి పోలింగ్ బూత్ లలో మొక్కలు నాటే కార్యక్రమం పట్టణ కేంద్రంలోని సాయినగర్లో ఓబీసి మోర్చ యాదాద్రి-భువనగిరి జిల్లా ఇంచార్జ్ బూత్ ఇంచార్జ్ బందారపు లింగస్వామి గౌడ్ మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య,ఉపసర్పంచి మైసోళ్ల మత్సగిరి,బూత్ కన్వీనర్ మండల ఉపాధ్యక్షులు రేగూరి అమర్,మారగోని బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేకవనంపల్లి అభివృద్ధే ప్రధాన లక్ష్యం:సర్పంచ్ పట్లోళ్ళ శశిధర్ రెడ్డి



వికారాబాద్ జూలై 06 ప్రజాపాలన బ్యూరో : గ్రామాన్ని పచ్చందాల పారివిల్లగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని మేకవనంపల్లి సర్పంచ్ పట్లోళ్ళ శశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజాపాలన బ్యూరో తో మాట్లాడుతూ.. మంచి నీటి సమస్యను తీర్చడానికి ఇంటింటికి నల్లా కనెక్షన్ను మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఇప్పించానని పేర్కొన్నారు. 10 లక్షల జడ్పి నిధులతో సిసి రోడ్లు, 5 లక్షల నిధులతో ఉన్నత పాఠశాల భవనం, 8 లక్షల నిధులతో ఫార్మేషన్ రోడ్లు, వేయించామని తెలిపారు. 16 లక్షల ఎన్ ఆర్ఈజిఎస్ నిధులతో జిపి భవనాన్ని నిర్మించామని వివరించారు. జిపి నిధులతో గ్రామంలో 36 సిసి కెమెరాలు, 80 వేలతో బస్ స్టాండ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను నిర్మించామని చెప్పారు.ఎన్ ఆర్ఈజిఎస్ 5 లక్షల నిధులతో పశువుల తొట్టిలు నిర్మించామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన పల్లె ప్రగతిలో భాగంగా రైతు వేదిక, డంపింగ్ యార్డు, కంపోస్ట్ షెడ్, పల్లె ప్రకృతి వనం, హరిత హారం, తడి పొడి చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలించుట వంటి పనులను పూర్తి చేశామని అన్నారు. వైకుంఠధామం నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో మోమిన్ పేట్ మండల పరిధిలో 2000 చొప్పున మాస్కులు, శానిటైజజర్ నా స్వంత డబ్బులతో పంపిణీ చేశామని చెప్పారు. మా నాన్నగారు మోమిన్ పేట్ పిఏసిఎస్ చైర్మన్ పట్లోళ్ళ అంజిరెడ్డి సౌజన్యంతో జిపికి 6 గుంటల భూమిని విరాళంగా అందజేశామని తెలిపారు. నాపదవీ కాలంలో మేకవనంపల్లి గ్రామం అంతా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని లక్ష్యం ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రావణి, నోడల్ ఆఫీసర్ శాంత, గ్రామ స్థాయి సిబ్బంది సహకారంతో పల్లె ప్రగతిని సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

## డివిజన్లోని సమస్యల పరిష్కారానికి కృషి

### కార్పొరేటర్ మహేశ్వరి కృపసాగర్



మేడిపల్లి, జులై6 (ప్రజాపాలన ప్రతినిధి) :డివిజన్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ కార్పొరేటర్ దొంతరబోయిన మహేశ్వరి కృపసాగర్ ముదిరాజ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా డివిజన్ కమిటీ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులతో కలిసి కార్పొరేటర్ మహేశ్వరి కృపసాగర్ జెసిబితో రోడ్డు పక్కనున్న చెత్తా చెదారంతో పాటు పిచ్చి మొక్కలను పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు దొంతరబోయిన కృపాసాగర్ ముదిరాజ్, 22వ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు పోకల రవీందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంగనాథం, డివిజన్ ఇంచార్జి సత్యనారాయణ యాదవ్, మహిళా ప్రధాన కార్యదర్శి ఆదిలక్ష్మీ, బీసీ సెల్ అధ్యక్షులు భూమయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన మధిర బార్ అసోసియేషన్ సభ్యులు



మధిర, జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ హరికృష్ణ భూపతి గారిని మధిర కోర్టు న్యాయవాదులు కలిసి 1930 లో నిర్మించిన మధిర కోర్టు భవనం పూర్తిగా పురాతనమై దాదాపు శిథిలావస్థకు చేరిందని , కొత్త భవనాన్ని మంజూరు చేయడానికి సహకరించవలసిందిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కోరగా వారు అనుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భైరవభట్ల శ్రీనివాసరావు సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, నంబూరు జనార్దన్ రావు ,నెల్లూరు రవి , రెంటపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత వాడలో పల్లె నిద్ర

## – పాదయాత్ర చేసిన వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్







వికారాబాద్ జూలై 06 ప్రజాపాలన బ్యూరో :గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టానని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో గల మర్పల్లి మండలానికి చెందిన దార్గులపల్లి గ్రామంలో సోమవారం రాత్రి లిపల్లె నిద్రలి కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం తుమ్మలపల్లి గ్రామంలో లిపల్లె ప్రగతిలి కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. సోమవారం రాత్రి దార్గులపల్లి గ్రామంలో దళిత వాడలోని తలారి బాల్ రాజ్ ఇంట్లో బస చేసి ఉదయం గ్రామంలోని వీధుల్లో పర్యటించి ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.

గ్రామాలలో సమస్యలు పరిష్కరిస్తూ, అన్ని గ్రామాలలో సమానంగా అభివృద్ధి చేసేందుకు పల్లె నిద్ర కార్యక్రమం అన్నారు.

గ్రామస్థులతో కూర్చొని గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పగటి సమయంలో కూడ మా గ్రామంలోకి ఏ ఎమ్మెల్యే రాని పరిస్థితిలో రాత్రి సమయం మాతో గడిపేందుకు వచ్చిన ఎమ్మెల్యేను చూసి గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ఎస్సీ కాలనీలో విద్యుత్తు సరఫరా కోసం నూతనంగా కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో ఉన్న ఇంకుడు గుంతల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో శానిటేషన్ పనులు ఇంకా మెరుగ్గా జరగాలన్నారు.

పోచమ్మ గుడి ముందు ఉన్న గుంతను పూడ్చేసే విధంగా సిబ్బంది ప్రణాళిక రూపొందించాలన్నారు. ఎస్సీ కాలనీలో ఉన్న నీటి బావి పైన జాలి ఏర్పాటు చేయాలన్నారు. అదనపు మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు త్వరగా ఏర్పాటు చేయాలని మరియు నాళాలు బిగించాలని ఆదేశించారు. క్రిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు సరిచేయాలన్నారు, వర్షాకాలంలో విద్యుత్ సరఫరా కోసం అంతరాయం కలగకుండా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

తుమ్మలపల్లి గ్రామంలోపర్యటన : తుమ్మలపల్లిలో దళిత వాడలో ప్రతి వీధిలో తిరిగి సమస్యలు తెలుసుకున్నారు.

బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా అవగాహన కల్పించాలన్నారు. పాటించని వారి పై చర్యలు తీసుకోవాలన్నారు.

మిషన్ భగీరథ నీటి ట్యాంక్ లను తప్పని సరిగా శుభ్రం చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామస్థులందరూ కలిసి గ్రామ అభివృద్ధి కోసం పాటు పడాలన్నారు.

గ్రామ సభలో ప్రజలందరూ పాల్గొని సమస్యలను గ్రామ సర్పంచ్ కు తెలియజేయాలన్నారు. గ్రామ పంచాయతీలో అందుబాటులో ఉన్న నిధులకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం నాల్గవ పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, హరితహారం నర్సరీని సందర్శించారు.

ఏడవ హరితహారంలో కార్యక్రమంలో భాగంగా పల్లె ప్రకృతి ఆవరణంలో మొక్కలు నాటి, నీరు పోయడం జరిగింది.

లిబాబు జగ్జీవన్ రామ్ సేవలుచిరస్మరణీయం

ఈరోజు భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు విజయ్ కుమార్, హంసమ్మ, ఎంపీపీ లలిత రమేష్, జెడ్పీటీసీ మధుకర్, ఎంపీటీసీ లు యేసమ్మ, మల్లేశం, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, రైతు బంధు అధ్యక్షులు నాయబ్ గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## అఖిలపక్షం పార్టీల రిలే నిరాహారదీక్ష

మధిరజులై 06, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీమధిర ప్రభుత్వ ఆసు పత్రిలో వైద్యుల పోస్టు భర్తీ చేయాలని కోరుతూ అఖిలపక్షం పార్టీ ల ఆధ్వర్యంలో 8వ రోజు కు చేరిన రిలే నిరాహార దీక్ష ఈ దీక్షలో కూర్చున్న వారు సీపీఐ పార్టీ నుంచి సిపిఎం పట్టణ కార్యదర్శి పెరుమలపల్లి ప్రకాశరావు %ూ×ుఖజ% మధిర డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ ఆదిమూలం శ్రీనివాస రావు గద్దల సురేష్ బాబు నుండి శ్రీనివాస్ ,టీడీపి నుంచి మన్నేపల్లి రత్నకుమారి మాదాల నరసింహారావు తదితరులు దీక్షలో కూర్చున్నారు.ఈ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన వారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లిసూరంసెట్టి కిషోర్,లి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి,మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులి,కాంగ్రెస్ పార్టీ %ంఎ% సెల్ మండల అధ్యక్షులు లిదారా బాలరాజు,లి సీపీఐ పట్టణ ప్రధాన కార్యదర్శి లిబెజవాడ రవి బాబులి, సీపీఐ మండల లిఓట్ల కొండలరావులి సిపిఐ మధిర మండల సహాయ కార్యదర్శి లిచావా మురళీకృష్ణలి ,టీడీపీ అధికార ప్రతినిధి లిగడ్డం మల్లికార్జునరావు,లి ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు లిమడుపల్లి లక్ష్మణ్లి , దీక్ష ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కోన దని కుమార్, ముస్లిం వెల్ఫేర్ కమిటి అధ్యక్షుడు మొహమ్మద్ అలీ, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు అన్నవరం సత్యనారాయణ మంగళగిరి రామాంజనేయులు చిలువేరు శ్రీను తదితరులు పాల్గోన్నారు..

## జగజీవన్ రావుకి కాంగ్రెస్ నాయకుల నివాళి



జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ ఉపప్రధాని దళిత జాతి ముద్దుబిడ్డ లిడాక్టర్ బాబు జగజీవన్ రావు వర్ధంతి సందర్భంగా ఈ రోజు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిసూరంసెట్టి కిషోర్ ,మిరియాల రమణ గుప్తాలి, డాక్టర్ బాబు జగజీవన్ రావు గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ సంధర్భంగా మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగజీవన్ రావు..కాంగ్రెస్ పార్టీ లో అంచెలంచలు ఎదిగి ఉప ప్రధాని స్థాయికి చేరిన మహనీయుడు అన్నారు..ఈ కార్యక్రమంలో మధిర బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,మధిర మండల %ంఎ% సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు,మున్సిపల్ కౌన్సిలరు మునుగోటి వెంకటేశ్వరావు, కోన ధని కుమార్,మాజీ కౌన్సిలర్ మునుగోటి వెంకట నాగ లక్ష్మీ,మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుతుమాటినవీన్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,ముస్లిం వెల్ఫేయిర్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అలీ,సూర్యదేవర కోటేశ్వరరావు,జింకల కోటేశ్వరరావు, మైలవరపు చక్రి..మొదలగువారు పాల్గోన్నారు

## ఘనంగా శ్యామప్రసాద్ ముఖర్జీ 120 వ జయంతి



ఖమ్మం జులై 6 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రముఖ స్వాతంత్ర్య సంగ్రామ యోధులు, జనసంఘ్ వ్యవస్థాపకులు, స్వర్గీయ శ్రీ శ్యామప్రసాద్ ముఖర్జీ 120 వ జయంతిని పురస్కరించుకొని ''భారతీయ జనతా పార్టీ'' జాతీయ పార్టీ ఆదేశాల మేరకు దేశవ్యా... పితంగా పార్టీ శ్రేణులు వారి స్ఫూర్తికి ప్రతీక చిహ్నంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రథ సారధులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) నేతృత్వంలో ఈ రోజున ఇల్లందు మండలంలోని గ్రామ పంచాయితి సుభాష్ నగర్ పరిధిలో గల లలితా పురం గ్రామం ప్రభుత్వ పాఠశాల సమీపంలో పోలింగ్ స్టేషన్నం బర్ 17 ఆవరణలో జిల్లా మైనారిటీ యోర్చ ఆధ్వర్యంలో మొక్కలు నాటి వారి త్యాగాలను స్మరించుకోవడ.... ము జరిగినది. వారి ఆశయాలను సాధించేందు పార్టీ శ్రేణులు ప్రతిన పూనడము జరిగినది. ఈకార్యక్రము... ములో మండల కిసాన్ మోర్చనాయకులు మేకల రామారావు, %జు% మోర్చ నాయకులు ఇర్పలక్ష్మయ్య, నియోజక వర్గ యువమోర్చ నాయకులు ఇర్పనవీన్ గారు, %ాజ% మోర్చ మండల కార్చిదర్శి ఉసికెల వెంకన్నగారు, శా? గున్న పిచ్చయ్య, నిడికొండ సుబ్బారావు, లి గిరకటి పరేష్, ఆరెం ఫ్రీమ్ , ఇర్పకార్తీక్ , పాల్గొని విజయవంతం చేయడము.. జరిగినది.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |




## సమసమాజ నిర్మాణమే బిజెపి ధ్యేయం

మధిర,జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీబిజెపి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం.బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివపట్టణ కమిటీ ఆధ్వర్యంలో సేవాహి సంఘటన్ కార్యక్రమంలో భాగంగా నేడు జనసంఘ్ వ్యవస్థాపకులు భరతమాత ముద్దుబిడ్డ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి గారి జయంతి ని పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు మరియు పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ ఆధ్వర్యంలో పలు వార్డులలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో ప్రతి కార్యకర్త రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సేవకార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది అని, సమసమాజ నిర్మాణమే బిజెపి ధ్యేయం అని, దేశం కోసం పాటుపడిన మహనీయులు లకు ఘనమైన నివాళి అర్పిస్తూ వారి స్ఫూర్తితో ప్రజాసమస్యలుపై పోరాడతాము అని అన్నారు.

## మొక్కలు నాటిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర జులై 06, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీపట్టణ ప్రగతి లో భాగంగా రెండో వార్డ్ లో మొక్కలు నాటిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అత్యంత ప్రతిష్టాత్మకంగా పల్లె ప్రగతి పట్టణ ప్రగతి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది పల్లెలు పట్టణాలు శుభ్రంగా ఉండాలి అత్యధిక సంఖ్యలో మొక్కలు నాటాలి అధిక వర్షాల రావాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి గొప్ప కార్యక్రమాలు తీసుకున్నారని దీనికి ప్రజలందరూ రాజకీయాలకతీతంగా ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొండితోక లత, మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు,ఆత్మ కమిటీ చైర్మన్ రంగిసెట్టి కోటేశ్వరరావు, జిల్లా నాయకులు జయకర్, మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, టిఆర్ఎస్ నాయకులు %వీణ% ఖాదర్, ప్రసాద్ తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి శ్రేణులు



మంచిర్యాల టౌన్,జులై06, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోమంగళవారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వివిధ వార్డుల లో శ్యామ్ ముఖర్జీ జయంతి ని ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మొక్కలు నాటారు,ఈ సంధ్భంగా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్. పి. పి మహంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ. యావత్ భారతావని ఏకీకరణ కోసం శ్యామ్ ముఖర్జీ కృషి చేశాడని ఆయన తెలిపారు.శ్యామ్ ముఖర్జీ భరతమాత ముద్దు బిడ్డఅని, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడని,ఆయన ఆశయాలను ప్రతీ కార్యకర్త కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అరిగెల రవీందర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బెజ్జంకి కవిత,యువమోర్చా అధ్యక్షుడు కడకొండ సాయి కుమార్, బీసీ మోర్చా అధ్యక్షుడు పాల రాజయ్య,ప్రధాన కార్యదర్శి సాటపురి శివ,ఎస్,సి మోర్చా అధ్యక్షుడు బంగారు ప్రసాద్,నాయకులు జంగపెల్లి మల్లయ్య, గొడిశెల తిరుపతి, శివకుమార్, శాన గొండ రాజ్ కుమార్, ఒరగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా పహిల్వాన్ పురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం,రైతు వేదిక,డంపింగ్ యార్డ్,పల్లె ప్రకృతి వనం,సి సి రోడ్లు,వైకుంఠ దామం, అనంతరం దాసి రెడ్డి గూడెం గ్రామంలో పైళ్ల ఫౌండేషన్ తో నిర్మించిన ఫిల్టర్ ప్రారంభోత్సవానికిముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిలు హాజరవుతారనిటిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దేగల పాండు ఒక ప్రకటనలో తెలిపారు.

## బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



- బి ఎస్ రాములు

సెల్: 8331966987

ఆనాటికి మాతృస్వామ్య వ్యవస్థ స్థానంలో గణతెగల, జనపదాల సమాజాలు వెలిశాయి. పురుషాధిపత్య పితృస్వామిక దంపతీ వ్యవస్థ స్థిరపడింది. పితృస్వామిక దంపతీ వ్యవస్థలో బాగంగా బౌద్ధ సోషలిజం, బౌద్ధ ధర్మం, బౌద్ధ సంస్కృతి శతాబ్దా లుగా ప్రపంచానికి వెలుగునిచ్చింది. ఇలా బౌద్ధం మానవులు ప్రయత్న పూర్వకంగా నిర్మించిన తొలి సోషలిస్టు వ్యవస్థ అని చెప్పవచ్చు. బౌద్ధ సోషలిజం వ్యాప్తిలో బౌద్ధ భిక్షువులతోపాటు విశ్వవిద్యా లయాల పాత్ర మహోన్నతమైనది.

**ఇనుపయుగం - గ్రామీణ స్థిర వ్యవసాయం:**

హరప్పా, సింధు నాగరికథ క్రీ.పూ. 3000 సంవత్సరాల కాలంలో ఒక గొప్ప మానవ నాగరికతను సృష్టించింది. వారికి ఇనుము తెలియదు. నీటిని పైపుల ద్వారా పైకి ఎక్కించడం, 1400 డిగ్రీల వేడిలో కరిగించి పింగాణి పాత్రలు తయారు చేయడం తెలుసు. అంత గొప్ప నాగరికత శిథిలమయి పోయింది. అటు తర్వాత ఎన్నో శతాబ్దాలకు భారతదేశంలో ఖనిజాలు, లోహాలు వెలికితీసి అనేక నూతన ఉత్పత్తులను చేపట్టారు. క్రీ.పూ. 10వ శతాబ్దం కాదంటే క్రీ.పూ. 7వ శతాబ్దం నాటికి ఇనుము కనుక్కోబడింది. ఇనుప కర్రు, నాగలి రూపొందించబడింది. దాంతో పోడు వ్యవసాయం స్థానంలో స్థిర వ్యవసాయం పెరిగింది. స్థిర వ్యవసాయం గ్రామీణ స్వయం పోషక ఆర్థిక వ్యవస్థను ముందుకు తెచ్చింది. కుల వ్యవస్థ స్థిరపడే క్రమంలో కుల వ్యవస్థ, కుల వృత్తులు పునాదిగా, శతాబ్దాలుగా కొనసాగుతూ వచ్చిన గ్రామీణ స్వయం పోషక కుల ఆర్థిక వ్యవస్థ, స్వయం పోషక గ్రామీణ సోషలిస్టు వ్యవస్థ. శతాబ్దాలుగా వృత్తి నైపున్యాలు, ఉత్పత్తులు, సేవలు అత్యున్నతస్థాయిలో ఎదుగుతూ వచ్చాయి. ఆనాటి ప్రపంచ దేశాలకు క్రీ.శ. 1810 దాకా అనగా పారిశ్రామిక యుగం ప్రారంభమైన 60 యేళ్ళ తర్వాత కూడా ఇతర దేశాలకు భారతదేశం నుండి సరుకులు ఎగుమతి అవుతూ వచ్చాయి. గ్రామీణ స్వయం పోషక ఆర్థిక వ్యవస్థలో కుల, వర్గ, వర్ణ వ్యత్యాసాలు కొనసాగినప్పటికీ, అది ఆ పరిమితులకు కూడా స్వయంపోషక సోషలిస్టు వ్యవస్థే. నేటికీ గ్రామాల్లో కులాలకు అతీతంగా అందరూ రక్త సంబంధీకుల వలె వరుసలు పెట్టి పిలుచుకోవడంలో దాని అవశేషాలను గమనించవచ్చు.

**తక్షశిల (తక్కశిల) విశ్వవిద్యాలయంలో సోషలిజం:**

క్రీ.పూ. 10వ శతాబ్దం తక్షశిల (తక్కశిల) విశ్వవిద్యాలయంలో సంఘ జీవనం, సోషలిజం కొనసాగుతూ వచ్చింది. క్రీ.పూ. 5వ శతాబ్దం నాటికే బుద్ధుని బోధనలకు ప్రభావితుడై రష్యాలోని తాష్కెంట్ రాజైన తక్ష అనే రాజు తక్షశిల విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. చాణుక్యుడు అందులో అధ్యాపకుడిగా, మౌర్య చంద్రగుప్తుడు విద్యార్థిగా విద్యనభ్యసించారు. ఎక్కడి పాటలీపుత్రం! ఎక్కడి తక్షశిల! వందలాది మైళ్లు రవాణా సౌకర్యంలేని ఆ కాలంలో ప్రయాణం చేసి అక్కడ చదువుకున్నారంటే దాని ప్రశస్తి చెప్పనవసరం లేదు. తక్షశిల విశ్వవిద్యాలయం ద్వారా అనేక శాస్త్రాల జ్ఞానం ప్రపంచ వ్యాప్తంగా పరివ్యాప్తమైంది. ప్రాచీన భాషల్లోని అనేక పదాలు ఏక రూపత కలిగి ఉండ డానికి తక్షశిల విశ్వవిద్యాలయంలో నేర్చుకున్న విద్య ద్వారా వ్యాప్తి చెందడం ఒక ప్రధాన కారణం. ఆయుర్వేదానికి ప్రసిద్ధుడైన చరకుడు కూడా తక్షశిల విశ్వవిద్యాలయంలో విద్యార్థిగా, ఆచార్యుడిగా పని చేశాడు.

**సమ్రాట్ అశోక్ కాలంలో సోషలిజం:**

సమ్రాట్ అశోకుడు (క్రీ.పూ. 304-232) కళింగ యుద్ధం తర్వాత బౌద్ధం స్వీకరించి ఉపఖండ వ్యాప్తంగా బౌద్ధం వ్యాప్తికి కృషి చేశాడు. మనం చిన్నప్పటి నుండి అశోకుడు చెట్లు నాటించెను. బావులు త్రవ్వించెను. రోడ్లు పోయించెను చదువుతూ వచ్చాము. ఇవన్నీ బౌద్ధ సోషలిజంలో భాగంగా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే. తక్షశిల విశ్వవిద్యాలయానికి స్వయం ప్రతిపత్తి కోసం చేయూతనందించాడు. బౌద్ధం ప్రజాస్వామ్యయుతంగా అనేక పాయలుగా విస్తరించింది. బౌద్ధులతో మహాసభలు (బౌద్ధ సంగీతి) జరుగుతూ ఎప్పటికప్పుడు బౌద్ధ బోధనలను, జీవన విధానాన్ని, సంస్కృతిని క్రోడీకరిస్తూ, సమన్వయపరుస్తూ, ప్రత్యేక శాఖలుగా విడిపోతూ కొనసాగుతూ వచ్చాయి.

**సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్‌ల సోషలిజం:**

సోక్రటీస్ (క్రీ.పూ. 470-390), ప్లేటో (427-347), అరిస్టాటిల్ (క్రీ.పూ. 384-322) గ్రీకు నుండి ఎదిగిన మహాతత్వవేత్తలు. సోక్రటీస్ నాకేమీ తెలియదు అని తెలుసుకున్నాను అనే మాట బహుళ ప్రాచుర్యం పొందింది. గ్రీకు రాజ్యంలో ఉంటూ ఒక ఆదర్శ సమాజాన్ని ప్రతిపాదించాడు. అది బానిస వ్యవస్థను కొనసాగిస్తున్న కాలం. బానిసలకోసం కాకుండా, బానిసల యజమానుల మధ్య ప్లేటో ఆదర్శ సమాజాన్ని ప్రతిపాదించాడు. బుద్ధుడు బానిసలను అలా వదిలివేయకుండా, యజమానినుండి అనుమతి పొంది విముక్తుడై వస్తే, బౌద్ధ సంఘంలో చేర్చుకున్నాడు. అలెగ్జాండర్ గురువైన అరిస్టాటిల్ అనేక గ్రంథాలు రాశాడు. ఆధునిక ప్రపంచం కూడా చాలామేరకు అరిస్టాటిల్ సిద్ధాంతాల మీద, అవగాహనలమీద ఆధారపడి కొనసాగుతుంది. ఒక మహా తత్వవేత్త అరిస్టాటిల్.

**బౌద్ధాన్ని ఆదరించిన మౌర్య, శాతవాహన, పాల రాజవంశాలు:**

మౌర్యవంశం, పాల వంశం, శాతవాహన వంశం మొదలుకొని అనేక రాజ వంశాలు బౌద్ధాన్ని ఆదరించాయి. ప్రోత్సహించాయి. యుద్ధాలు, సంఘర్షణలు పెరిగినప్పుడు శాంతియుత పరివర్తన స్థానంలో భక్తి వీరరసాలప్రాధాన్యత పెరిగింది.

**నాగార్జున కొండ శ్రీపర్వత విద్యాలయం:**

క్రీ.పూ. మౌర్య సామ్రాజ్య పతనం తర్వాత శాలివాహన సామ్రాజ్యంగా ప్రసిద్ధి చెందిన శాలివాహనులు (క్రీ.పూ. 225-క్రీ.శ. 225) బౌద్ధం ప్రభావంతో దాని ప్రచారానికి విస్తృతంగా సేవలు అందించారు. నాగార్జునకొండ, శ్రీపర్వతంలో విద్యాలయా లను నెలకొల్పారు. కాలక్రమంలో ఆచార్య నాగార్జుని విశ్వవిద్యాలయంగా ప్రసిద్ది చెందింది.

**నలంద విశ్వవిద్యాలయం ద్వారా సోషలిజం:**

క్రీ.శ. 427 నుండి కొనసాగిన నలంద విశ్వవిద్యాలయం 2000 మంది ఆచార్యులు పదివేలమంది విద్యార్థులతో బిహార్, నేపాల్ సరిహద్దుల్లోని రాజ్‌గిరిలో కొనసాగుతూ వచ్చింది. కుమారగుప్త అనే రాజు స్థాపించిన నలంద విశ్వవిద్యాలయం సోషలిజం శాస్త్రాలకు పెద్దపీట వేసింది. గుప్తులు, కన్నోజు రాజు హర్షుడు ఈ విశ్వవిద్యాలయాన్ని పెంచి పోషించారు. 7వ శతాబ్దంలోని పాల వంశ రాజుల కాలంలో నలంద విశ్వవిద్యాలయం అత్యున్నత శిఖరాలకు చేరుకుంది. అనేకమంది శాస్త్రవేత్తలు ఎదిగారు. ఖగోళ శాస్త్రం, వైద్యశాస్త్రం, విజ్ఞానశాస్త్రం, లోహ ఖనిజ శాస్త్రాలు విస్తారంగా పరిశోధించబడ్డాయి. అవి అనేక నూతన నైపుణ్యాలకు, వృత్తులకు దారి వేశాయి.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## నేడే కేబినేట్ విస్తరణ..

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర, రాష్ట్ర స్థాయుల్లో పరిపాలనలో అనుభవంగలవారిని తన మంత్రివర్గంలో చేర్చుకోవాలని మోదీ భావిస్తున్నారని తెలుస్తోంది. స్వతంత్ర భారత చరిత్రలో అత్యంత పిన్న వయస్కులుగల మంత్రివర్గంగా రికార్డు సృష్టించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రతి రాష్ట్రాన్నీ, ఆ రాష్ట్రంలోని ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని మంత్రివర్గ కూర్పు జరుగుతున్నట్లు చెప్తున్నారు. ఇదిలావుండగా, మంత్రివర్గంలో మార్పులు, చేర్పుల్లో భాగంగా పదవులు దక్కే అవకాశం ఉన్నవారి జాబితాలో జ్యోతిరాదిత్య సింధియా, సర్బానంద సోనోవాల్, నారాయణ్ రాణే, పశుపతి పరస్, అనుప్రియ పటేల్, పంకజ్ చౌదరి, రీటా బహుగుణ జోషీ, రామ్‌శంకర్ కథేరియా, వరుణ్ గాంధీ, ఆర్‌సీపీ సింగ్, లల్లన్ సింగ్, రాహుల్ కశ్వన్, సీపీ జోషీ ఉన్నారు. వీరిలో జ్యోతిరాదిత్య సింధియా, రామ్‌శంకర్ కథేరియా, నారాయణ్ రాణే ఢిల్లీకి పయనమయ్యారు. మిగిలినవారు ఢిల్లీలోనే ఉన్నారు.

## మధుమేహాన్ని ముందుచూపుతో...

రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా, మధుమేహ నిర్ధారణకు తక్కువగా ఉన్న స్థితిని ప్రి డయాబెటిక్‌గా భావించాలి. ఈ స్థితిని నిర్లక్ష్యం చేస్తే, భవిష్యత్తులో టైప్2 డయాబెటిస్‌కు దారి తీయవచ్చు. ఇలా జరగకుండా ఉండాలంటే ఆహారంలో తగిన మార్పులు చేసుకోవాలి. ఇందుకోసం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచిస్తున్న మార్గదర్శకాలు ఇవే!

ఆహారం బరువును బట్టి: అధిక బరువు ఉన్నవాళ్లు తక్కువ కేలరీలు పొందే వీలున్న ఆహారం తీసుకోవాలి. శరీరం శక్తిని ఖర్చు చేసే తీరు ఆధారంగా, ఇతరత్రా ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని మాక్రోన్యూట్రియంట్లు సరిపడా అందే ఆహారాన్ని ఎంచుకోవాలి. ఆహారం ఇలా: పీచు, విటమిన్లు, ఖనిజలవణాలతో పాటు, చక్కెర, సోడియం, కొవ్వులు తక్కువగా ఉండే పిండిపదార్థాలతో కూడిన ఆహారం ఎంచుకోవాలి. పిండిపదార్థాలు తగ్గించడం మూలంగా గ్లైసెమిక్ ఇండెక్స్ అదుపులో ఉంటుంది. పిండిపదార్థాలు, కేలరీల పరిమాణం పెరిగిపోకుండా చక్కెరతో కూడిన పదార్థాలు అరుదుగా తీసుకోవాలి.

చేపలు, మాంసం: చేపలు, లేత మాంసం, పప్పులు, బీన్స్, నట్స్ ఎక్కువగా, రెడ్ మీట్ తక్కువగా తీసుకోవాలి. రోజు మొత్తంలో పాల పదార్థాలు రెండు సార్లకు మించి తీసుకోకూడదు. ప్రి డయాబెటిక్స్ వృక్షాధార మాంసకృత్తులకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా శరీర బరువు పెరగకుండా నియంత్రించుకోవచ్చు.

కొవ్వులు: శరీరానికి అందే మొత్తం కేలరీల్లో కొవ్వులు 30శాతం, శాచురేటెడ్ ఫ్యాట్ 10శాతం ఉండేలా జాగ్రత్తపడాలి. ఇందుకోసం ఆరోగ్యకరమైన నూనెలను పరిమితంగా వాడుకోవాలి. నూనెలో ముంచి వేయించే పద్ధతులకు బదులు గ్రిల్, బేక్ లాంటి వంట ప్రత్యామ్నాయాలు ఎంచుకోవాలి.

స్నాక్స్: అనారోగ్యకరమైన స్నాక్స్‌కు బదులుగా గుప్పెడు బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తాలు ఎంచుకోవాలి.

పీచు ఎక్కువ: ఆహారంలో ఎక్కువ పీచు, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం ప్రతి వెయ్యి కిలో కేలరీల్లో కనీసం 20 గ్రాముల పీచు ఉండేలా పదార్థాలను (పప్పుధాన్యాలు, బీన్స్, పళ్లు) ఎంచుకోవాలి.

ఉప్పు: ఉప్పు రోజుకు 2,300 మిల్లీగ్రాములు (ఒక టీస్పూను) మించకూడదు.

చక్కెర: తీపి పానీయాలకు బదులుగా నిమ్మరసం, మజ్జిగ, జల్‌జీరా, తాజా నీళ్లు తాగాలి.

## జగిత్యాల జిల్లాలో పర్యటించిన మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు

**పల్లెప్రగతి హరితహారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**



జగిత్యాల/రాయికల్ జులై 06 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండలం హాబ్జీపూర్ గ్రామంలో సోమవారం రాత్రి పల్లెప్రగతి కారేక్రమంలో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు పల్లెనిద్ర చేపట్టారు. మంగళవారం ఉదయం గ్రామంలో పల్లెప్రగతి వైకుంఠదామం హరితహారం పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించి పరిశీలించి గ్రామంలో పలు సమస్యలను అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాయికల్ మండలంలో భూపతిపూర్ బిట్ రోడ్డు అల్లిపూర్ రైతువేదిక అభివృద్ధి కార్యక్రమాలలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ తో కలసి రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనం వైకుంఠదామం మరియు కంపోస్ట్ షెడ్ ను పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి. రవి జడ్పీ సీఈవో వినోద్ జిల్లా పంచాయతీ శాఖ అధికారి పల్లికొండ నరేష్ ఆర్డీవో మాధురి డిఆర్డీఏ పిడి లక్ష్మీనారాయణ జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా: గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ ఎంపీపీ లావుడ్య లావణ్య జడ్పీటీసీ అశ్విని జాదవ్ సంగెపు మహేష్ పాలేపు రాజేంద్రప్రసాద్ మూలసపు లక్ష్మీ ఎంపీడీవోలు తహశీల్దార్లు అధికారులు నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజున దేవస్థానంలో ప్రత్యేక పూజలు...



బీరుపూర్, జూలై 06 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పేరుమీద ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు. కాలుగాయం నుండి త్వరగా కోలుకుని ప్రజసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి మెంబర్ ముప్పాల రాంచందర్ రావు మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ నారపాక రమేష్ సర్పంచ్ ల ఫోరమ్ ప్రెసిడెంట్ నల్ల మహిపాల్ రెడ్డి సర్పంచ్ లు ఘర్షకుర్తి శిల్పరమేష్ అజ్మీర ప్రభాకర్ పర్వతం రమేష్ బోడ స్వప్నసాగర్ చిక్రం సుగుణమారుతి బందెల మరియరాజేశం ఎంపీటీసీ గొర్ల సృజనసుశిన్ శీలం రమేష్ రామకిస్ట్ గంగాధర్ గజర్ల రాంచందర్ గౌడ్ మెరుగు రాజేశం బీరుపూర్ ఆలయ చైర్మన్ నెరేళ్ల సుమన్ గౌడ్ ఉపసర్పంచ్ హరీష్ నాయకులు శీలం లింగన్న దోసరపు బుచ్చన్న తిరుపతి మ్యాడ మల్లేశ్ జలపతి గంగదరి సంతోష్ పూర్ణచందర్ జక్కుల చంద్రయ్య ధనంజయ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు...



సారంగాపూర్, జులై 06 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజన్న దేవాలయంలో స్థానిక ఎమ్మెల్యే డా: సంజాయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొల జమున జెడ్పిటిసి మెడిపెల్లి మనోహర్ రెడ్డి వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్ గుర్రాల రాజేందర్ రెడ్డి రైతు బంధు సమితి అధ్యక్షుడు కొల శ్రీనివాస్ లచక్క పేట సర్పంచ్ రమణరావు ధర్మనాయక్ తండ సర్పంచ్ సంతోష్ తోడేటి శేఖర్ గౌడ్ సింగల్ విండో అధ్యక్షులు ఏలేటి నర్సింహారెడ్డి పోతారం ఎంపిటిసి జోగినపల్లి సుధాకర్ రావు తోడేటి గోపాల్ ముదిగం రాజేందర్ పంగ విజయ్ తెరాస కార్యకర్తలు పాల్గోన్నారు.



## భారతీయ జనతా పార్టీ నాయకులు అరెస్ట్

ఇబ్రహీంపట్నం, జూలై 07 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని పల్లె ప్రగతి కార్యక్రమానికి విచేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును అడ్డుకుంటారనే నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉడుత రాజు, కార్యదర్శి చెరుకు రాజు,ఐటి సెల్ కన్వీనర్ అక్కపెల్లి జలందర్, బీజేవైయం మండల ఉపాధ్యక్షుడు అనురెడ్డి దినేష్ రెడ్డి,గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు చాట్ల రాజేందర్ లను మల్లాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉడుత రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నియంతపరిపాలన కొనసాగుతుందని మంత్రులకు కూడా విలువ లేకుండా ఫామ్ హౌస్ నుండి పాలన సాగుతున్న తెలంగాణలో మంత్రుల పర్యటనలకు బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటని కేంద్ర ప్రభుత్వం నిధులను తమ నిధులు గా చెప్పుకోవడం టిఆర్ యస్ పార్టీకే చెల్లిందని తెలిపారు, ప్రభుత్వం ఇవ్వవలసిన కనీస సౌకర్యాలు విద్యా వైద్యం ఉపాధిలో పూర్తిగా విఫలమైందని తక్కువ జీతాలతో ఉద్యోగం చేస్తున్నా ఉపాధి హామ క్షేత్ర స్థాయి సహాయకులు ఏడువేల ఆరువందల యాభై ఒక్క ఉద్యోగుల కుటుంబను విధిపాలు చేసిన ప్రభుత్వం మంత్రి పర్యటనకు ఇబ్రహీంపట్నం మండలంలోని ఉపాధి హామీ క్షేత్ర స్థాయి సహాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వ పతనానికి దారితీస్తుందని తెలిపారు.

## మాట నిలుపుకున్న మంత్రి దివ్యాంగునికి బ్యాటరీ సైకిల్



జగిత్యాల, జులై 06 (ప్రజాపాలన ప్రతినిధి): గొల్లపల్లి మండలం దమ్మన్నపేట పల్లె ప్రగతి హరితహారంలో జులై 1వ తేదీన రాజు సతీష్ బ్యాటరీ సైకిల్ కొరకు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు దరఖాస్తు పెట్టుకున్నాడు. రెండు రోజుల వ్యవధిలో ఎలక్ట్రానిక్ సైకిల్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు సతీష్ ఎలక్ట్రానిక్ సైకిల్ ఇప్పించినందుకు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# నా తొలి పారితోషికం మూడు వందలే!

తెలుగులో కొంతకాలం క్రితం కథనాయికగా మెరిసినవారిలో 'కామ్నా జెత్మలాని' ఒకరు. ముద్దుగా .. బొద్దుగా మురిపించిన ఈ అమ్మాయి 'ప్రేమికులు' సినిమా ద్వారా తెలుగు తెరకి పరిచయమైంది. తెరపై తెల్లగులాబీలా విరిసిన ఈ అమ్మాయిని చూడగానే కుర్రళ్ల కళ్లన్నీ కలలతో నిండిపోయాయి .. గుండెలన్నీ ఊహలతో పండిపోయాయి. అలా తొలి సినిమాతోనే ఈ సుందరి పడుచు హృదయాలను పొలోమంటూ దోచేసుకుంటూ వెళ్లింది. అలాంటి కామ్నా తాజాగా 'ఆలీతో సరదాగా' కార్యక్రమంలో మాట్లాడుతూ తన గురించిన అనేక విషయాలను ఆవిష్కరించింది."నేను పుట్టి పెరిగింది ముంబైలో .. సినిమాల్లోకి రావడానికి ముందు నేను మోడలింగ్ చేసే దానిని. అలా నేను అందుకున్న తొలి పారితోషకం 300. మోడలింగ్ లో నాకంటూ ఒక గుర్తింపు రావడానికి నేను చాలా కష్టపడవలసి వచ్చింది. అలా కొన్ని యాడ్స్ లో నన్ను చూసిన దర్శకురాలు జయ.బి గారు 'ప్రేమికులు' సినిమా కోసం నన్ను అడిగారు. అప్పుడు నేను ఇంటర్ చదువుతున్నాను. హైదరాబాద్ వచ్చి షూటింగు చేయాలంటే కొత్తగా అనిపించింది. కానీ ఆ సమయంలో మా మదర్ నన్ను ఎంతో ప్రోత్సహించింది. అలా నేను 'ప్రేమికులు' చేశాను.ఆ తరువాత నాకు 'రణం' సినిమాలో అవకాశం వచ్చింది. ఈ సినిమా నాకు మంచి పేరు తెచ్చిపెట్టింది. కొంతకాలం క్రితం నాకు వివాహమైంది .. ఆయన బిజినెస్ మేన్ .. మాకు ఇద్దరు పిల్లలు. కెరియర్ పరంగా ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుంటే తెలుగు .. తమిళ .. కన్నడ సినిమాలు చేశాను. ఇండస్ట్రీ లో తెలిసినవారు ఎవరూ లేకుండా వచ్చాను .. ఎంతో కష్టపడ్డాను .. ఈ మాత్రం గుర్తింపు తెచ్చుకున్నాను .. ఇది చాలు అనిపిస్తూ ఉంటుంది.'కత్తి కాంతారావు' సినిమా షూటింగు సమయంలో అనుకుంటాను .. రఘుబాబు నన్ను బాగా ఆటపట్టించాడు. అప్పటికే నేను బాగా అలసిపోయాను. తరువాత చేయవలసిన సీన్ గురించి



ఆలోచిస్తూ కూర్చున్నాను. రఘుబాబు నా వెనుకే కూర్చుని తుమ్మడం నాకు చిరాకు తెప్పించింది. ప్రతిసారీ ఆయన 'సారీ' చెప్పడం .. మళ్లీ తుమ్మడం చేసేవారు. దాంతో నాకు చాలా కోపం వచ్చేసింది. తాను తుమ్మలేదనీ .. అలా సౌండ్ చేసింది ఇదే అంటూ ఆయన ఒక 'స్ప్రే' బాటిల్ చూపించారు. అప్పటివరకూ అందరూ ఎందుకు నవ్వుతున్నారో అప్పుడు నాకు అర్థమైంది" అంటూ చెప్పుకొచ్చింది.

# వర్మలోని మానవీయ కోణం తెలుసా?



ఎప్పుడూ తిట్టిపోయడమేనా? అప్పుడప్పుడూ అప్యాయత అనురాగాన్ని కూడా రాంగోపాల్ వర్మ పంచుతుంటాడు. తనలోనా మానవీయతను బయటపెట్టుతుంటాడు. వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ ఏం చేసినా అది వివాదాస్పదంగా మారుతుంటుంది. మరీ ముఖ్యంగా వర్మ ట్వీట్ చేశారంటే అది వివాదాల మయంగా మారుతూనే ఉంటుంది. అదో పెద్ద రచ్చకు దారితీస్తుంది. ్రఎప్పుడు సినీ రాజకీయ ప్రముఖులను టార్గెట్ చేసే రాంగోపాల్ వర్మ ఈసారి ఓ మానవీయ అంశంపై మనసుకు హత్తుకునేలా ఓ ట్వీట్ చేశాడు. అదిప్పుడు వైరల్ గా మారింది. వర్మలో కూడా ఈ యాంగిల్ ఉందా? అని అసూయ పడేలా ఆ ట్వీట్ ఉండడం విశేషం. తాజాగా రాంగోపాల్ వర్మ అక్కచెల్లెళ్లపై స్పందించిన తీరు ప్రతి ఒక్కరిని కదిలించేలా ఉంది. వర్మ కూడా ఇలా స్పందిస్తాడా? అని అందరూ ఆశ్చర్యపోతున్న పరిస్థితి ఉంది. కరుడుగట్టిన వర్మనేనా? ఇలా చేసిందని అని అందరూ అనుకుంటున్నారు.మధ్యప్రదేశ్ లో ఇద్దరు గిరిజన అక్కాచెల్లెళ్లను కుటుంబ సభ్యులే అత్యంత పాశవికంగా చంపడం యావత్ దేవాన్ని షాక్ కు గురిచేసింది. మధ్యప్రదేశ్ లోని ధార్ జిల్లా పిపల్య గ్రామానికి చెందిన గిరిజన అక్కాచెల్లెళ్లు తమ మేనమామ కూమారులతో ప్రేమలో ఉన్నారని కుటుంబ సభ్యులే జుట్టు పట్టుకొని ఈడ్చుకొని కొట్టి చంపిన వైనం వీడియో సోసల్ మీడియాలో వైరల్ అయ్యింది.ఈ ఘటనపై రాంగోపాల్ వర్మ ఎమోషనల్ అయ్యారు. తన ఆవేదనను ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. ఈ దారుణాన్ని తాను నమ్మలేకపోతున్నట్టుగా చెప్పుకొచ్చారు. దాడికి పాల్పడిన వాళ్లందరికీ తగిన శిక్ష వేయకపోతే తనకు ఈ దేశంపై నమ్మకం పోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు.వర్మ సైతం ఇలా సామాజిక సృహను తెచ్చుకొని ఒక సున్నిత అంశంపై స్పందించిన తీరుకు నిజంగా నెటిజన్లు ఆశ్చర్యపోతున్న పరిస్థితి నెలకొంది.

# ఆ సినిమా నాకు అన్నిటికన్నా స్పెషల్!



సినిమా ఫ్లాప్ కావడం అంటే ఏంటీ? ఒక ఐడియా చాలా మందికి నచ్చకపోడం. హిట్ కొట్టడం అంటే.. ఎక్కువ మందికి నచ్చడం. దట్సాల్. మిగతా దంతా సేమ్ టూ సేమ్. ఒక హిట్ సినిమాను ఎలా తెరకెక్కిస్తారో.. ఫ్లాప్ సినిమా సైతం అదే విధంగా రూపొందుతుంది. అవి రిలీజ్ అయిన తర్వాతగానీ.. ఎంత మందికి నచ్చిందనే విషయం ఆధారంగా.. హిట్టు ఫ్లాపు అని డిసైడ్ చేస్తారు. కానీ.. ఆ సినిమాను తీసిన దర్శకుడికి మాత్రం ప్రతిసినిమా ఒక్కటే.ఆ విధంగా చూసుకున్నప్పుడు తనకు ఆరెంజ్ సినిమా ఎంతో స్పెషల్ అంటున్నాడు బొమ్మరిల్లు భాస్కర్. 'బొమ్మరిల్లు' సినిమాతో ఇండస్ట్రీ చూపు తనవైపు తిప్పుకున్నాడు భాస్కర్. ఆ తర్వాత పరుగు కూడా పర్వాలేదనిపించింది. ఆ తర్వాత రామ్ చరణ్ తో తెరకెక్కించిన చిత్రం ఆరెంజ్. జీవితంలోని వాస్తవాలను ముసుగు తీసి మరీ చూపించిన ఈ సినిమా చాలా మందికి నచ్చలేదు. ఎందుకంటే.. అబద్ధమే హాయిగా ఉంటుంది కదా! అందుకే.. వాస్తవం చూపించిన ఈ సినిమా కమర్షియల్ గా హిట్ జాబితాలో చేరలేదు. కానీ.. నిజాలను అంగీకరించే వర్గానికి మాత్రం ఈ సినిమా ఎంతగానో నచ్చింది.ఇదే విషయాన్ని లేటెస్ట్ ఇంటర్వ్యూలో చెప్పాడు దర్శకుడు భాస్కర్. అంతేకాదు.. తనను ఆరెంజ్ వంటి సినిమా తీయాలని కూడా కోరుతారట. వాళ్లు కోరడమే కాదు.. తనకు కూడా ఆరెంజ్ సినిమా ఎంతో స్పెషల్ అని చెప్పాడు బొమ్మరిల్లు భాస్కర్. తన కెరియర్లోనే అత్యంత కష్టపడి ఎంతో ఇష్టపడి తీసిన సినిమా కూడా ఇదేనని చెప్పారు.రాత్రి పగలు తేడా లేకుండా స్క్రిప్టు కోసం శ్రమించినట్టు చెప్పాడు. అయితే.. స్క్రీన్ ప్లే దారితప్పడం వల్ల తేడా వచ్చిందని అన్నాడు. అయినప్పటికీ.. ఆ చిత్రానికి తన మనసులో ప్రత్యేక స్థానం ఉందని చెప్పాడు దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్. కాగా.. చాలా గ్యాప్ తర్వాత అక్కినేని అఖిల్ తో 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' సినిమా తెరకెక్కించాడు. త్వరలోనే ఈ చిత్రం రిలీజ్ కానుంది. మరి అతని కెరీర్ కు ఎంతో కీలకమైన ఈ సినిమా ఎలాంటి ఫలితం సాధిస్తుందో చూడాలి.

# నేనేం మాస్టర్ ను కాదు.. ఇప్పటికి విద్యార్థినే



ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి అనే సూత్రం పాటించిన వారే జీవితంలో పైకి వస్తారని పెద్దలు అంటూ ఉంటారు. యూనివర్శిల్ స్టార్ గా గుర్తింపు దక్కించుకున్న కమల్ హాసన్ ఇప్పటికి ఒక సింపుల్ నటుడిగానే తనకు తాను అనుకుంటూ ఉంటాడు. ఆయన సినీ కెరీర్ లో ఎన్నో అద్భుతాలను ఆవిష్కరించాడు. అలాంటి యూనివర్శిల్ స్టార్ ఇప్పటికి కూడా ప్రయోగాత్మక సినిమాలు చేస్తూనే ఉన్నాడు. దశావతారం విడుదల అయ్యి 13 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఆ సినిమా కు సంబంధించిన విషయాలను సోషల్ మీడియా ద్వారా కమల్ హాసన్ షేర్ చేసుకున్నాడు. ఆ సమయంలోనే దర్శకుడు అల్ఫోన్స్ పుత్రేన్ స్పందిస్తూ దయచేసి అద్భుత చిత్రం అయిన మైకేల్ మదన కామరాజు గురించిన విషయాలు తెలియజేయాలని.. అప్పటి మేకింగ్ విషయాలను చెప్పడం వల్ల ఇప్పటి యువ దర్శకులకు చాలా పాఠం నేర్చుకున్న వారు అవుతామని అన్నాడు.దర్శకుడి విజ్ఞప్తి మేరకు మైకేల్ మదన కామరాజు సినిమాకు సంబంధించిన పలు ఇంట్రెస్టింగ్ విషయాలను మేకింగ్ ట్రిక్స్ ను ఇంకా పలు విషయాలను సోషల్ మీడియా ద్వారా ఆయన షేర్ చేసుకున్నాడు. ఆపై సినిమాల మేకింగ్ గురించి చెప్పడానికి నేనేం మాస్టర్ ను కాదు. ఒక వేళ నన్ను అలా పిలిచినా ఒప్పుకోను. మాస్టర్ అంటే చాలా త్యాగం అవసరం. అలాంటి వారికే ఆ గౌరవం దక్కుతుంది. మాస్టర్ గా నేను మారాను అని నేను ఎప్పటికి అనుకోను. నేను ఇప్పటికి ఎప్పటికి నేర్చుకుంటూనే విద్యార్థిగా ఉంటాను. నా గురువులు బాల చందర్ గారు.. సింగీతం గారు ఎన్నో విషయాలు నేర్పించారు. వారి నుండి నేర్చుకున్న పరిజ్ఞానంతో సినిమాలు చేస్తున్నాను. ప్రతి రోజు ఏదో ఒక కొత్త విషయం నేర్చుకోవాలని భావిస్తాను అన్నాడు.అదే సమయంలో యువ దర్శకులను ఉద్దేశించి మేము ఎప్పుడో 30 ఏళ్ల క్రితం తీసిన చేసిన క్లాసిక్ సినిమాల గురించి ఆలోచించడం మానేసి కొత్తగా క్లాసిక్ సినిమాలను ఎలా తెరకెక్కించాలనే విషయాన్ని ఆలోచించండి అంటూ సూచించాడు. ప్రతి ఒక్క యువ దర్శకుడు కూడా కొత్త విషయాలను తెలుసుకునేందుకు కొత్తగా సినిమాను తెరకెక్కించేందుకు ప్రయత్నించాలంటూ కమల్ హాసన్ సూచించాడు. యువ దర్శకులు పాత సినిమాలను పట్టుకుని చర్చించుకోవడం మానేసి కొత్తగా క్లాసిక్ లను సృష్టించాల్సిన సమయం అంటూ కమల్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. తన సుదీర్ఘ సినీ చరిత్రలో ఎన్నో అద్భుత విజయాలు.. ప్రయోగాలు.. గౌరవాలు దక్కించుకున్న కమల్ హాసన్ తాను ఇంకా ఒక విద్యార్థినే అంటూ చెప్పుకోవడం ఆయన అనుకువకు నిదర్శణం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.



## "పుష్ప" షూట్ పై లేటెస్ట్ అప్డేట్ ఇదే.!

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ని ఐకాన్ స్టార్ గా అప్ గ్రేడ్ చేస్తున్న లేటెస్ట్ అండ్ భారీ పాన్ ఇండియన్ చిత్రం "పుష్ప". దర్శకుడు సుకుమార్ అల్లు అర్జున్ తో తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియన్ సినిమాపై ఎనలేని అంచనాలు నెలకొన్నాయి. ఇక ఇదిలా ఉండగా ఈ చిత్రం లాక్ డౌన్ 2.0 వల్ల షూట్ కొన్నాళ్ళు నిలిపివేశారు.మరి లేటెస్ట్ అప్డేట్ ఈ చిత్రం షూట్ పై వచ్చింది. ఈరోజు నుంచే ఈ చిత్రం షూట్ హైదరాబాద్ లో మొదలయ్యిందట. బన్నీ కూడా పాల్గొన్న ఈ షూట్ నేటి నుంచి మొత్తం 45 రోజులు పాటు నిర్విరామంగా జరుపుకోనుందట. దీనితో పుష్ప పార్ట్ 1 అంతా కంప్లీట్ అయ్యి పోయినట్టే అట.మరి ఈ సినిమా అనంతరం సరికొత్త మేకోవర్ తో బన్నీ "ఐకాన్" ను స్టార్ట్ చేసేయ నున్నాడు. ఇక పుష్ప చిత్రంలో బన్నీ సరసన రష్మికా మందన్నా హీరోయిన్ గా నటిస్తుండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మాణం వహిస్తున్నారు.

## మాయావినే కాదు మహేష్ ని మాయ చేసి బుట్టలో వేశాడు!



ఒకే హీరోతో.. ఒకే దర్శకుడితో బ్యాక్ టు బ్యాక్ పని చేసే అవకాశం రావడం ఏ సంగీత దర్శకుడికి అయనా అదృష్టమే. పని పరంగా బోలెడంత ఫ్లెక్సిబిలిటీ ఉంటుంది. అండర్ స్టాండింగ్ పరంగా సమస్యలుండవు. అలాంటి చోట ప్రశాంత వాతావరణంలో క్రియేటివిటీ పరంగా నిరూపించుకునేందుకు ఆస్కారం ఉంటుంది. డిఫరెన్సెస్ కి ఆస్కారం తక్కువగా ఉంటుంది. ఇప్పుడు టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్.థమన్ అలాంటి ఫ్లెక్సిబిలిటీని ఎంజాయ్ చేస్తున్నాడు. బ్యాక్ టు బ్యాక్ మహేష్.. త్రివిక్రమ్ లాంటి టాప్ క్లాస్ తో పని చేస్తున్నాడు.సూపర్ స్టార్ మహేష్ నటిస్తున్న సర్కార్ వారి పాటక థమన్ బాణీలు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇంతలోనే మహేష్ తదుపరి చిత్రానికి కూడా అతడే సంగీత దర్శకుడిగా లాకయ్యారు. ఆసక్తికరంగా అల వైకుంఠపురములో చిత్రంతో ఇండస్ట్రీ హిట్టిచ్చిన త్రివిక్రమ్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. అల పాటల్ని చార్ట్ బస్టర్లుగా నిలిపిన థమన్ వెంటనే త్రివిక్రమ్ కి కమిటైపోయారు.ృమహేష్ – త్రివిక్రమ్ కాంబినేషన్ అనూహ్యంగా తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఎప్పటి నుంచో కలిసి మూడవ సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నా కానీ ఇన్నాళ్లు కుదరలేదు. చివరిగా ఎన్టీఆర్ తో త్రివిక్రమ్ ప్రాజెక్ట్ రద్దు అవ్వడంతో మాటల మాంత్రికుడు మహేష్ ని అనుకోకుండానే లాక్ చేసారు. ఆ తర్వాత వ్యవహారమంతా తెలిసినదే. ప్రతిదీ చకచకా జరిగిపోయింది. ఈ చిత్రాన్ని హారికా హాసిని క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించడానికి ముందుకొచ్చింది. తాజాగా సినిమాకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా ఎంపికైన థమన్ రెట్టించిన ఉత్సాహంతో ఉన్నట్లు తెలుస్తోంది.ూటింగ్ ఇంకా ప్రారంభం కాకముందే థమన్ బాణీలు రెడీ చేసేస్తున్నారు. ఇందులో మొత్తం ఐదు పాటలున్నట్లు థమన్ రివీల్ చేసారు. అలాగే సంగీతానికి ఎక్కువ ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఇప్పటికే అందులో మూడు పాటలు రికార్డింగ్ పూర్తయిందని చెప్పి షాకిచ్చారు. అన్ని ట్యూన్లు ఒకే అయిపోయాయని.. షూటింగ్ కి వెళ్లడమే తరువాయి అని థమన్ చెప్పుకొచ్చారు. మొత్తానికి థమన్ సినిమా ప్రారంభానికి ముందే పాటలు రెడీ చేసి అభిమానుల్లో జోష్ ని పెంచారు. థమన్ గతంలో దూకుడు.. బిజినెస్ మెన్ చిత్రాలకు సంగీతం అందించిన సంగతి తెలిసిందే. ఆ రెండు చిత్రాలు మ్యూజికల్ గా మంచి హిట్ అయ్యాయి.ంహేష్ నటించిన ప్రస్తుతం మహేష్ పరశురాం దర్శకత్వంలో %--%సర్కారు వారి పాట%--% లో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసి రిలీజ్ చేయడానికి సమయం పడుతుంది. ఈ లోపు త్రివిక్రమ్ ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేస్తారని తెలుస్తోంది. మరి మహేష్ కోసం మాటల మాంత్రికుడు ఎలాంటి స్క్రిప్ట్ సిద్ధం చేసారన్నది చూడాలి. త్రివిక్రమ్ %--%అలవైకుంఠపురములో%--%తో భారీ సక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989